epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
సంపుటి: 18 | సంచిక: 347 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 4 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

S TV SAMAYAM

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



# పాలమూరును ఎండబెట్టిన కేసీఆర్

## ఎంపీగా గెలిపించినా పట్టించుకోని నేత

- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ప్రాజెక్టులకు నిధులు మంజూరు
- అవకాశాలను అంది పుచ్చుకోవాలని సీఎం రేవంత్ పిలుపు
- మూసాపేట కార్నింగ్ కంపెనీ రెండో యూనిట్ ప్రారంభం

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 3:** అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చు కుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ, ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుం టానని భరోసా ఇచ్చారు.

మిగతా 2 లో

## మీ గొడవల్లోకి నన్ను లాగకండి

- కవిత వ్యాఖ్యలపై సీఎం స్పందన

02



# రేపు కేటీఆర్‌కు ఇలాంటి గతే!

## బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రావు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కేసీఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు.

మిగతా 3 లో

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

03

సస్పెండ్ చేయడంతో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి



02

## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం.. ఇళ్ల ప్రారంభంలో సీఎం

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు



- కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా

మిగతా 2 లో

## యూరియా కొరత తీర్చడంలో విఫలం

### లోకేశ్ తీరుపై మండిపడ్డ అంబటి



**నంబర్ వన్- గుంటూరు :** యూరియా కొరతపై మాజీ మంత్రి అంబంటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకేష్ ఒక ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీని తయారు చేశాడని ఆయన ఆరోపించారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా

మిగతా 5 లో



03

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

- ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు
- కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు

# అడుగడుగునా వైసీపీ విష ప్రచారం

## ఎరువుల రవాణాను అడ్డుకుంటూ డ్రామాలాడుతోంది

- రైతుల ముసుగులో వైసీపీ రాజకీయం
- వైసీపీ దుష్ప్రచారంతో రైతులు ఆందోళన చెందొద్దు... వారి రాజకీయ ఉచ్చులో పడొద్దు
- సమృద్ధిగా ఎరువుల నిల్వలున్నాయి... ఇంకా వస్తున్నాయి
- మీడియా సమావేశంలో ఎరువుల సరఫరాపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**అమరావతి:** అన్ని విషయాల్లోనూ ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ.. ఎరువుల విషయంలోనూ అదే తరహా దుష్ప్రచారాన్ని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. విషవృక్షం లాంటి వైసీపీ చేసే దుష్ప్రచారాల్లో భాగంగా.. మరో ఫేక్ స్టోరీని ప్రచారం చేస్తోందని.. యూరియా, ఎరువుల కొరత ఉందని దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ, విషపు విత్తనాలను చల్లుతోందని చంద్రబాబు విమర్శించారు. ఎరువుల లభ్యత.. సరఫరాపై రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాల వారీగా ఎరువుల సరఫరా లెక్కలను చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'ఈ ఖరీఫ్ సీజనులో

మిగతా 5 లో



## బంగారం ధగధగ

లక్షా పదివేల దిశగా పరుగులు



.. వివరాలు 4లో



## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

- ఫోన్ ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు
- మీడియాతో మంత్రి బండి సంజయ్

3



# 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

**హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా**

**నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: డిసిపి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు- గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

# 6న గణేశ్ నిమజ్జన సెలవు ప్రకటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** గణేశ్ నిమజ్జనం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6న శనివారం సెలవు ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సెలవు ఇస్తున్నట్లు తెలిపింది. అక్టోబర్ 11న రెండో శనివారం పనిదినంగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 6న హైదరాబాద్‌లో జరగనున్న నిమజ్జనానికి జీహెచ్ఎంసీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. ఆరోజున సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గణేష్ నిమజ్జనానికి పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు- చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. నగరవ్యాప్తంగా దాదాపు 3 వేల మంది పోలీసులను మోహరించామని, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం జరగబోతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఖైరతాబాద్ బడా గణపతిని 6వ తేదీ ఉదయాన్నే టస్కర్ ఎక్కిస్తారని, శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఐడెంటిఫై చేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ సారి ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని.. ఆయన రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు డీసీపీ శిల్పవల్లి. ముఖ్యంగా చార్మినార్, ఎంజే మార్కెట్ ఏరియాలో ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. గణేషుడి మండపాల దగ్గర ఆకతాయిలను గుర్తించడానికి ఇప్పటికే షీ టీ-మ్స్, ఎస్వోటీ- పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 6, 7 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు ఉంటాయని తెలిపారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీని ముస్లింలు ఈ నెల 14కు వాయిదా వేసుకున్నారన్నారు. ఇతర జిల్లాల పోలీసులు, ప్రత్యేక బలగాలను బందోబస్తుకు వాడుతున్నామని చెప్పారు. పెద్ద విగ్రహాలు నిమజ్జనం అయ్యేవరకు కానిస్టేబుల్ స్థాయి అధికారి ఉంటాడని తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జనం చేసేటప్పుడు విగ్రహాలను విసిరేయకుండా క్రేన్ల సహాయంతోనే నిమజ్జనం చేయాలని సూచించారు.

# ప్రియుడి మోజులో కట్టుకున్న భర్త హత్య

**తరవాత కూతురును కడతేర్చిన రాకాసి**

**పోలీసుల విచారణతో గట్టురట్టు**

**భూపాలపల్లి, సెప్టెంబర్ 3:** ప్రియుడి మోజులో పడి భర్త, కూతురిని కసాయి తల్లి హత్య చేసి అడ్డంగా దొరికిపోయింది. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో జరిగింది. తొలుత భర్తను చంపి తప్పించుకుంది. అయితే కూతురుకు తెలుస్తుందనే ఉద్దేశ్యంతో ఆమెను కూడా మట్టుబెట్టాలని చేసిన ప్లాన్ బెడిసి కొట్టింది. ఈ క్రమంలో కూతురును చంపి అడవిలో కూతురు మృతదేహం పడేసి చుట్టూ క్షుద్రపూజలు చేసినట్లు- నమ్మించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడితల గ్రామంలో కవిత అనే మహిళ తన భర్త, కూతురు వర్షిణితో కలిసి ఉంటుంది. భర్త పక్షవాతంతో బాధపడుతుండగా అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో వివాహేతర సంబంధం పెట్టు-కుంది. ఈ వివాహేతర సంబంధం గురించి తెలుస్తుందని భర్తను జూన్ 25న చంపి వ్యాధితో చనిపోయాడని నమ్మించి అంత్యక్రియలు చేసింది. వివాహేతర సంబంధం విషయం కూతురికి కూడా ఎలాగైనా తెలుస్తుందని ప్రియుడితో కలిసి వర్షిణి(22)ని కసాయి తల్లి కూడా కడతేర్చింది. కూతురు మృతదేహాన్ని భూపాలపల్లి - కాటారం జాతీయ రహదారకి పక్కన అడవిలో పడేసింది. అనంతరం మృతదేహం చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లి ఆధార్ కార్డు పెట్టి నరబలిలా నమ్మించింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహం వద్దకు చేరుకొని కవితను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించడంతో నిజాలు ఒప్పుకుంది. 2 నెలల క్రితం ప్రియుడితో కలిసి భర్తను, ఇప్పుడు కూతురిని హత్య చేసినట్లు ఒప్పుకుంది. మరో హత్య కోసం కూడా ప్లాన్ చేసినట్టు- సమాచారం. దీంతో ప్రియుడు, కవితను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# నాంపల్లి కోర్టుకు నాగార్జున



**హైదరాబాద్,సెప్టెంబర్ 3:** హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు సినీ నటు-డు అక్కినేని నాగార్జున, అక్కినేని నాగ చైతన్య హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై న్యాయమూర్తి ఎదుట నాగార్జున, చైతన్య స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం నాగార్జున మీడియాతో మాట్లాడుతూ తాను వేసిన పరువునష్టం దావా కేసులో కోర్టుకు హాజరైనట్లు- తెలిపారు. న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోందన్నారు.

# పాలమూరును ఎండబెట్టిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి



గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు. చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు-లో లేక వలసలు పోయారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు. కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు-చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోందని సిఎం స్పష్టం చేశారు.కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఫిర్యాదు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు- రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

మొదటి పేజీ తరువాయి



పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు- తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్దతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జిఎస్టీని మినహాంచాలని విజ్ఞప్తి చేశారు. పాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని మంత్రి తుమ్మల కోరారు.

# మీ గొడవల్లోకి లాగకండి

**హరీష్‌రావు, సంతోష్‌రావు వెనక నేనెందుకు ఉంటాను..?**

**కవిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన**



**హైదరాబాద్, సెప్టెంబర్3:** 'ఎవరో వెనక నేనెందుకు ఉంటాను.. నేను ఎవరి వెనుక ఉండను.. ఉంటే ముందే ఉంటాను.. ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక నేనెందుకు ఉంటాను.. నాకు అంత సమయంలేదు.. మీ గొడవల్లోకి మమ్మల్ని లాగొద్దు.. అంటూ కవిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. గతంలో వేరేవాళ్లను ఎదగనీయనివాళ్లు.. ఇప్పుడు పంచాయితీలు పెట్టుకుంటున్నారు'.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటారు.. ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులు చేసుకుంటున్నారు.. బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ.. అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గొప్ప పేరు ఉన్న జనతా పార్టీ కనుమరుగు అయ్యింది.. ఎంతోమందికి అవకాశాలు ఇచ్చిన అద్భుతమైన పార్టీ టీడీపీ.. కొందరి కుట్రల వల్ల తెలంగాణలో సమస్యను ఎదుర్కొంటోంది.. దుర్మార్గాలు చేసిన బీఆర్ఎస్ ఎలా మనుగడ సాధిస్తుంది.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నాడు అక్రమ కేసులు పెట్టి ఎందరినీ ఎంతమందిని జైలుకు పంపించారు. ఇయాల వాళ్ళే తన్నుకుంటున్నారు. ఒకరు ఒకరు కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకుంటున్నారు.. ఎవరు అక్కర లేదు వాళ్ళని వాళ్ళే పొడుచుకుంటున్నారు.. చేసిన పాపాలు ఎక్కడికి పోవు ఖచ్చితంగా ఆ పాపాలు వెంటాడుతూనే ఉంటాయి. వాళ్ళు అనుభవించి తీరాల్సిందే.. అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెనకాల ఈయన ఉన్నాడని.. ఈయన వెనకాల ఆయన ఉన్నాడని చెబుతున్నారని.. అదంతా అర్థరహితమంటూ.. హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల రేవంత్ రెడ్డి ఉన్నారన్న కవిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

**కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం**

**ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 3:** హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావుపేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# రేపు కేటీఆర్‌కూ ఇలాంటి గతే

- బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్ర
- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- గుంటనక్కలు హరీష్, సంతోష్ పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రావు
- ప్రెస్‌మీట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కేసీఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బీఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్ భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు.



హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్‌ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

## హరీష్ రావు బబుల్ షూటర్

హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటర్ అని కవిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వనని స్పష్టం చేశారు. కవిత వేరే పార్టీలో చేరుతుందంటూ జరుగుతుందన్న ప్రచారంపై కూడా ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరనని, తనకు ఏ పార్టీతో పనిలేదని స్పష్టం చేశారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడాకే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. తన 20 ఏళ్ల జీవితాన్ని బీఆర్ఎస్, తెలంగాణ కోసం పనిచేయడానికి వెచ్చించానని, సస్పెన్షన్‌పై మరోసారి ఆలోచించాలని కవిత కోరారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీష్‌రావు డబ్బు పంపారన్నారు. పోచంపల్లికి మోకిలాలో వందల కోట్ల ప్రాజెక్ట్ వచ్చిందని, హరీష్‌రావు, సంతోష్ బీఆర్ఎస్‌ను జలగల్లాగా పట్టిపీడిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీతో ఇద్దరూ అంటకాగుతున్నారన్నారు. సంతోష్‌రావు బాధితులు చాలా మంది తనకు ఫోన్ చేస్తున్నారని చెప్పారు. తనపై పుకార్లు చేసిన వారు.. చేయించిన వారు అంతకుఅంత అనుభవిస్తారంటూ శాపనార్థాలు పెట్టారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు మాత్రం అన్యాయం జరగనివ్వనని ఆమె కుండ బద్దలు కొట్టారు. తనపై ఇన్ని కుట్రలు, ఇన్ని అవమానాలు అవసరమా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా అడిగారు. ఎన్నో జన్మల పుణ్యం ఉంటేనే కేసీఆర్‌కు తాను కుమార్తెగా జన్మించానని చెప్పారు. అలాంటి కేసీఆర్‌ను, ఆయన పార్టీని తాను ఎందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటానని ఆమె పేర్కొన్నారు. అయితే కేసీఆర్‌పై ఒత్తిడి పెంచి తద్వారా తనను సస్పెండ్ చేయించారంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ మీట్‌లో హరీశ్ రావు, సంతోష్ రావుపై కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీని అస్తగతం చేసుకోవాలని కుట్రలు చేస్తున్నారని కవిత అన్నారు. మొత్తం వాళ్లే చేశారు నాన్నా.. అంటూ కవిత వారిరువురి మీదా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. హరీష్‌రావు టార్గెట్‌గా ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కవిత ప్రకటించారు. కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు వేయడంతో తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడారు. తన ఆత్మాభిమానం కాపాడుకునేందుకు తాను ఈ పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఏదో జరిగిపోయినట్లు– దుష్టచతుష్టయం ఏదో ప్రచారం చేస్తుందంటూ కవిత మండిపడ్డారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్లుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వద్దకు వెళ్లితే.. తనను గన్‌మెన్లు అడ్డుకున్నట్లు రాయించారన్నారు. ఆరడుగుల బుల్లెట్ ఈ రోజు తనను గాయపరిచిందన్నారు. సంతోష్ రావు.. చేసిన పనులతో కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ మూఠాలు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మక్కయ్యాయన్నారు. హరీష్ రావును పక్కన పెట్టుకుని.. నిజాలు మాట్లాడిన తనను బయటకు పంపాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

**ఫోన్ ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు**

**మీడియాతో మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, సెప్టెంబర్ 3:** కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

## ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాలి

**జర్నలిస్టులకు మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచన**



**హైదరాబాద్,సెప్టెంబర్3 :** బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో కృత్రిమ మేధలో, టూల్స్ టె–క్నిక్స్, వర్క్ షాపును తెలంగాణ మీడియా అకాడమీ, అదిరా డాటా లీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్ కు చెందిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలకు సంబంధించిన దాదాపు 100 మందికి పైగా జర్నలిస్టులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో కూడా ఏఐని విరివిగా వాడుతున్నారని అన్నారు. అందులో భాగంగా న్యూస్ రూములు పరివర్తన చెందినందున జర్నలిస్టులు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఏఐ ని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకొని రిపోర్టింగ్ లో సులభతరమైన పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చు అని ఆయన తెలిపారు. ఏఐ సాంకేతికత పై లోతైన నైపుణ్యం ఉన్న, ఇంటర్నేషనల్ – ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి శిక్షణ నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ఏఐ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే మన తెలంగాణలో జర్నలిస్టులకు ఏఐలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటి ప్రయత్నం అని ఆయన అన్నారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థి లాగా ఉండాలన్నారు. అదేవిధంగా తాను కూడా నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఏఐ శిక్షణలో భాగంగా ఏఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఏఐ పద్ధతులు, నియమ నిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. కృత్రిమ మేధ జర్నలిస్టుల వృత్తిలో భాగంగా తప్పనిసరి అయిందని, ఏఐ మనసును భ్రమింప జేసి తప్పుడు సమాచారాన్ని వివక్ష లాంటి సమాచారాన్ని అందించే ప్రమాదం ఉందన్నారు. తన వద్ద ఉన్న ఉదాహరణల ఆధారంగా ఏఐ అవుట్ పుట్ టూల్స్ కూడా జాతి, మత, వర్గ, లింగ భేదాలు కలిగించే కంటెంట్ ను అందిస్తాయన్నారు. ఆటోమేషన్ లో భాగంగా ఏఐ ఏజెంట్స్ వస్తున్నాయని, దీని ద్వారా రాబోయే కాలంలో వివిధ రకాల ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. చాట్ జిపిటి, పెర్ప్లెక్సిటీ–, నోట్ బుక్ ఎల్ ఎం, గూగుల్, జమినయి, మిడ్ జర్ని, సోరా, విఇఓ3, తదితర టూల్స్ ని పరిచయం చేసి జర్నలిస్టులు ఎలా ఉపయోగించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఉదాహరణల ద్వారా అవగాహన కలిగించారు. ఆఒ డాటా –ట్రైయినింగ్ లో వినియోగంలో లోపం వల్ల, ప్రాంప్టింగ్ ఇంజనీరింగ్ సరిగా చేయకపోవడం వల్ల, ఈ వివక్ష లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చేందుతుంది అన్నారు. ఆఒ నైతిక నియమాలు తదితర అంశాలకు లోబడి జర్నలిస్టులు బాధ్యతా యుతంగా కృత్రిమ మేధ పరిజ్ఞానంను ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





## అవినీతిలో కవితకు భాగస్వామ్యం లేదంటే ఎలా

**ఆమె మాటలు నమ్మదగ్గవిగా లేవు: కాంగ్రెస్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** పదేళ్ల పాటు బీఆర్ఎస్ పాలనలో కీలక స్థానంలో ఉన్న కవితకు అవినీతి వ్యవహారాల్లో భాగస్వామ్యం లేకుండా అవి జరిగాయని అనటం అసాధ్యమని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. ప్రజల సొమ్ము దోచుకున్న తర్వాత, వాటాలో తేడా రావడంతోనే కవిత బహిరంగ వేదికపైకి వచ్చారని వ్యాఖ్యానించారు. కవిత రాజీనామాపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కవిత కొన్ని కఠోర సత్యాలు, కొన్ని అబద్ధాలు మాత్రమే మాట్లాడారని ఆయన అన్నారు. కవిత నిజంగా అవినీతి విషయాల్లో ఆధారాలు ఇస్తే వాటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా లిక్కర్ మార్ట్ కేసు, ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రిపై ఎత్తేసిన కేసు వంటి అంశాలపై సరైన వివరాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని హామీ ఇచ్చారు. కేసీఆర్‌పై స్పై చేయాల్సిన అవసరం లేదన్నారు. స్పై చేయడం మాకు అలవాటు కాదు.. ఫోన్ ట్యాప్‌లు మీరు చేశారు. మీరు మీలో మీరే గొడవ పడి బయటపడుతున్నారని అంటూ బీఆర్ఎస్ నాయకత్వంపై విరుచుకుపడ్డారు. ఆయన కవిత ఇటీవలే అమెరికా నుండి తిరిగివచ్చిన తర్వాత హరీష్ రావు, సంతోష్‌పై ఆరోపణలు చేయడం, అంతకు ముందు కేటీ–ఆర్‌పై విమర్శలు చేయడం బీఆర్ఎస్ లోపల విభేదాలను బహిర్గతం చేస్తోందని అన్నారు. ఇదిలావుంటే కవిత రాజీనామా చేయడాన్ని మహేష్ గౌడ్ స్వాగతించారు. నైతికతకు కట్టుబడి ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయడం శుభపరిణామమని అన్నారు. కవిత కేసీఆర్ వదిలిన బాణం మాత్రమే. ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి ఇవన్నీ చేస్తున్నారు. అయితే నైతికతతో తీసుకున్న ఈ నిర్ణయం సానుకూలమే అని వ్యాఖ్యానించారు. అంతేకాక, రాబోయే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ అనే పార్టీ రాజకీయ ముఖచిత్రంలో ఉండదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

**ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు ● కాంగ్రెస్‌పై మరోమారు కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు– అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ–ఆర్ నిప్పులు చెరిగారు. పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు–న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కొండపోచమ్మ సాగర్‌కు భారీగా గోదావరి జలాలు

**సిద్దిపేట, సెప్టెంబర్ 3:** గజ్వేల్ పరిధిలోని మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ జలాశయంలోకి గోదావరి జిల్లాలను ఎత్తిపోసే పక్రియ ప్రారంభమైంది. రంగనాయక సాగర్ జలాశయం నుంచి మల్లన్న సాగర్ జలాశయంలోకి ఎనిమిది పంపుల ద్వారా గోదావరి జలాలను విడుదల చేశారు. మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్‌కు మూడు పంపుల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసే పక్రియను ఈ రోజు ప్రారంభించారు. మూడు పంపుల ద్వారా 3,750 క్యూసెక్కుల నీటిని జలాశయంలోకి విడుదల చేస్తున్నట్లు– జలాశయం నిర్వహణ విభాగం ఏఈ సాయికుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 6.85 టీ–ఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు– తెలిపారు

## సంపాదకీయం




# అవినీతి కారణంగా బీఆర్‌ఎస్ అంతర్ధానం!

బీఆర్‌ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కేసీఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బీఆర్‌ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కేసీఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కేసీఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవంల ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కేసీఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బీఆర్‌ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడ గలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కేసీఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బీఆర్‌ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కేసీఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కేసీఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కేసీఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కేసీఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కేసీఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కేసీఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్‌ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడం తో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కేసీఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కేసీఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కేసీఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కేసీఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బీఆర్‌ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్ధానం అయినా ఆశ్చర్యం లేదు.

# హిందూ శరణార్థులకు ఊరట

- పాస్‌పోర్టు లేకున్నా ముస్లిమేతర శరణార్థులకు ఆశ్రయం
- కేంద్ర హెూంశాఖ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తామని పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గతేడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ప్రకారం.. 2014 డిసెంబరు 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్లు- కేంద్రం వెల్లడించింది. తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) 2025లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- కేంద్ర హోంశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 'అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసల కారణంగా భయంతో డిసెంబరు 31, 2024 తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం చర్యలు తీసుకుంటుంది. చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు. ఇకపై వారికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోతాయి. దశాబ్దాలతరబడి కాందిశీకుల్లా బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది. దేశంలో ఎక్కడి-కైనా వారు రాకపోకలు సాగించొచ్చు. ఆస్తులు కొనవచ్చని హోంశాఖ వెల్లడించింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గతేడాది పౌరసత్వ సవరణ చట్టం-2019 ని అమల్లోకి తెచ్చింది. సీఏఏ (ఈష။ఃఉూ ఆప။ప။ష ఆ-ష)-2019 చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, -కై-స్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. దరఖాస్తు ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది.

# హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

## గతంలోనే తాను ఈ విషయం చెప్పా

## ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమీ లేదు

## పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి

## మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కవిత కూడా ఇప్పుడు అదే విషయంచెబుతోందని అన్నారు. ఆమె ఇప్పుడు మీడియాతో కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు- గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్‌ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

## లక్షా పదివేల దిశగా పరుగులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని టెన్షన్ పడుతున్నారు. మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

# కేసీఆర్ విదిలిన బాణం కవిత

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం అని అన్నారు.

# కేసీఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

## మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 3: కేసీఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు- వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

# బీజింగ్‌లో కిమ్‌తో పుతిన్ ప్రత్యేక భేటీ

## ఉక్రెయిన్‌తో యుద్ధంలో సాయపడినందుకు కృతజ్ఞతలు

**బీజింగ్, సెప్టెంబర్ 3:** ఉక్రెయిన్ ఆక్రమించుకొన్న క్రస్క్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు ఉత్తరకొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ చేసిన సాయానికి రష్యా అధినేత పుతిన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ యుద్ధంలో మాస్కో సేనలకు అండగా.. ఉత్తరకొరియా నుంచి కూడా ప్రత్యేక దళాలు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూ-ర్తయిన సందర్భంగా చైనా బీజింగ్‌లో ప్రత్యేక పరేడ్ ఏర్పాటు-చేసింది. దీనికి పుతిన్, కిమ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వీరిద్దరి మధ్య ప్రత్యేక భేటీ- జరిగింది. దీనిలో కిమ్ సాయాన్ని రష్యా అధినేత అభినందించారు. ఇరువురు నేతలు కలిసి ఒకే కారులో ప్రయాణించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రష్యాలోని దాదాపు 2 లక్షల జనాభా ఉన్న క్రస్క్ ప్రాంతాన్ని గతేడాది ఉక్రెయిన్ (÷ఖసశ।) దళాలు ఆక్రమించాయి. దీంతో అక్కడి ప్రజలు నగరాన్ని వీడారు. కొన్ని నెలల తరువాత ఉత్తర కొరియా దళాల సాయంతో రష్యా ఈ ప్రాంతంలో చాలా భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొంది. కిమ్ దాదాపు 11,000 మంది సైనికులను ఇక్కడికి పంపారు. ఈ ఏడాది జనవరిలో ఇద్దరు సైనికులను ఉక్రెయిన్ దళాలు బంధించాయి.

# అడుగడుగునా వైసీపీ విష ప్రచారం



మొదటి పేజీ తరువాయి

ఓపెనింగ్ బ్యాలెన్సుతో కలిపి 6.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. బుధవారం నాటికి 94,892 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ఇది కాకుండా గత 10 రోజుల్లో సుమారు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. వచ్చే 10 రోజుల్లో 30 వేల టన్నులు సరఫరాకు అందుబాటులోకి రానుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మరో 53 వేల టన్నుల కేటాయింపులు తెచ్చుకున్నాం. సెప్టెంబర్ 12 నుంచి 30వ తేదీ లోపు మరో లక్ష టన్నులు తెచ్చుకుంటాం. అంటే సెప్టెంబర్ నెలఖరు నాటికి 2.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుంది. రైతులు ఆందోళన చెందవద్దు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ఎరువులను సిద్దం చేస్తాం. వచ్చే రబీ నాటికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 9.38 లక్షల టన్నులు కేటాయింపులు ఇప్పటికే చేసుకున్నాం. కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడాను. జిల్లాల్లో అన్ని రిటైల్ షాపుల్లో, ప్రస్తుత నిల్వలు, సరఫరాపై సమీక్ష చేసుకుని అవసరం ఉన్న దగ్గరకు ఎరువులు తరలించాలని చెప్పాం. డిమాండ్ ఉన్న జిల్లాలకు మార్క్ ఫెడ్ ద్వారా ఎరువులు తరలించి రైతులకు సరఫరా చేస్తాం. పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి ఎరువులు పక్కదారి పట్టకుండా చూడమని చెప్పాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వివిధ అంశాలపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. 'డ్రామాలు ఆడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. దుష్ప్రచారం చేసే వారిని జైలుకు పంపుతాం. యూరియా విషయంలో కృష్ణా జిల్లాలో వైసీపీకి చెందిన ఎర్రా వాసు, రామ్మూర్తి, చిలీ వెంకటేశ్వరరావు, ఈశ్వర రావు తదితరులు కుట్రపూరితంగా వ్యవహరించా రు. ఎరువుల లారీని హైజాక్ చేసే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో కొందరు క్రిమినల్స్ ఎరువుల విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఫేక్ రాజకీయాలు చేసినా, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేసినా తీవ్ర పరిణా మాలు ఉంటాయి. అన్ని జిల్లాల్లో ఎంతెంత స్టాక్ ఉందో... ఏయే దుకాణాల్లో ఎంత నిల్వలున్నాయనే వివరాలు కూడా ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకోం. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాల్జేయడానికి ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. ప్రస్తుతం రైతులు ఎక్కడెక్కడ ఎంత యూరియాను వినియోగిస్తున్నారో లెక్కలు తీసి మీడియాకు ఇస్తాం. రైతుల ముసుగులో వైసీపీ కార్యకర్తలు రాజకీయం చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరిస్తున్నా. నేరాలు ఘోరాలు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కుప్పంలో నీరిస్తే... నీళ్లు లేవని ప్రచారం చేశారు. పులివెందులకు మేం నీరిస్తే... వైసీపీ వాళ్లు వెళ్లి... తామే ఇచ్చినట్టుగా హారతు లిచ్చారు. సోషల్ మీడియా ఉంది కదా అని తప్పుడు వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోం. స్టీల్ ప్లాంట్ కు రూ.12 వేల కోట్లు కేంద్రం నిధులిచ్చి ఆదుకుంటే పేటీఎం బ్యాచ్ ద్వారా కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఉద్యోగుల వయో పరిమితి విషయంలో ఫేక్ జీవో సృష్టించి ఫేక్ ప్రచారం చేశారు. పేటీఎం బ్యాచ్ తప్పుడు పోస్టులు చేసి.. ఆందోళన కలిగించి.. రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తే తాట తీస్తాం. కావాలని అలజడులు సృష్టిస్తే జైలుకు పంపుతాం. మొన్నటి వరకు మహిళల పైనా.. నిన్న రాజధాని పైనా.. ఇప్పుడు రైతులను తప్పుదోవ పట్టించేలా చేస్తున్నారు. ఇలాంటి వారిని ఖచ్చితంగా నియంత్రిస్తాం' అని సీఎం అన్నారు. 'అవాస్తవాలను కూడా వాస్తవమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. హెరిటేజ్ అవుట్ లెట్లే లేవు. అయినా హెరిటేజ్ దుకాణాలు ఉన్నాయంటూ విష ప్రచారం చేస్తూ... విచిత్రమైన వింత జీవుల్లా వ్యవహరిస్తున్నారు. ఊహాగానాల్లో బతికేస్తున్నారు. ఏం చెప్పినా... ప్రజలు నమ్మేస్తారని వైసీపీ అనుకుంటోంది. వాళ్లను చూస్తుంటే జాలి వేస్తుంది. విలువల్లేని వ్యక్తులు రాజకీయాల్లో ఉన్నప్పుడు... ఇలాంటి సమస్యలే వస్తాయి. వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటే... మేం వాటిని సరి చేస్తూ కూర్చోవాలా..? అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించమంటే... ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అంటున్నారు. వీరికి అసలు బుద్ధుందా..? ప్రజలిచ్చిన సీట్లతోనే ప్రతిపక్ష హోదా వస్తుంది. ఆ హోదాకు కూడా తగరనే వైసీపీకి 11 సీట్లు ఇచ్చారు. ప్రతిపక్షం కావాలంటే అసెంబ్లీలో 18 సీట్ల సంఖ్యాబలం ఉండాలని తెలియదా..? ఓట్లేయలేదని ప్రజలపై కక్ష పెట్టుకున్నట్టు వ్యవహరిస్తున్నారు. కోడి కత్తి, గొడ్డలివేటు, గుండెపోటు, గులకరాయి డ్రామాలతో పాటు... ఎరువులిస్తున్నా ఇవ్వడం లేదని ఫేక్ డ్రామాలు ఆడుతున్నారు' అని చంద్రబాబు విమర్శించారు. 'దుష్ప్రచారంతో రెచ్చగొడుతూ... రైతులను రోడ్డున పడేస్తున్నారు. వీరి రాజకీయ ఉచ్చులో రైతులు పడొద్దు. త్వరలోనే రైతులతో సమావేశం నిర్వహిస్తాం... వాస్తవాలు వివరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు జరిగేవి. నీళ్లు లేక, పెట్టుబడి సాయం అందక, ఆదుకునే వారు లేక.. నిస్పృహతో రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. కూటమి అధికారంలోకి వచ్చాక... రైతుల మీద ఒత్తిడి తగ్గింది. అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం అందిస్తున్నాం. వ్యవసాయానికి కావాల్సిన నీళ్లను సమృద్ధిగా సరఫరా చేస్తున్నాం. పంటలు పండేందుకు కావాల్సిన అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాం. అందుకే రైతుల ఆత్మహత్యలు ఇప్పుడు లేవు. రైతులకు మంచి చేస్తుంటే... వైసీపీ ఓర్వలేకపోతోంది. ఏ కారణాల వల్లనైనా పంటలకు సరైన ధర లేకపోతే ప్రభుత్వం తరపున ఆదుకుంటున్నాం. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తున్నాం. వాణిజ్య పంటలకు మార్కెటింగులో ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం. తాజాగా కాఫీ పంటకు బెర్రి బోరర్ తెగులు వచ్చింది. ఇది మరింత విస్తరించకుండా చర్యలు చేపట్టాం. తెగులు సోకిన పంటను ధ్వంసం చేసి రైతులకు తగినంత పరిహారం ఇస్తున్నాం. ఈ సందర్భంగా రైతులకు ఓ విజ్ఞప్తి. తెలియక ఎక్కువ పురుగు మందులు వినియోగిస్తున్నారు. పురుగు మందుల వినియోగం ఎక్కువగా జరిగితే... మన పంటలు కొనుగోలు చేసే పరిస్థితి ఉండదు. తిండి, వాతావరణం కూడా కలుషితం అవుతుంది. ఆర్గానిక్ పంటలే రైతులకు లాభాదాయకం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

అమరావతి : స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు-సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతా నికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సు లు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడు తూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు-, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు-, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు-కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థవంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లో నూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలని అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశించారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు. ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు- ఉంటు-ందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లు-గా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది. జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు- ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లు-గా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు-, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు- ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహా ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచస్థాయి పర్యాటకంగా ఏపీ

**టెంపుల్ టౌన్స్‌లో స్టేట్‌హోమ్‌లకు ప్రోత్సాహం**

**పర్యాటక ప్రాంతాల్లో నిరంతరంగా కార్యక్రమాలు**

**పర్యాటక అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

**అమరావతి :** టెంపుల్ టౌన్స్‌లో హోమ్ స్టేలను ప్రోత్సహించాలని, ముఖ్యంగా తిరుపతితో పాటు- ఇతర ప్రముఖ దేవాలయాల పట్టణాల్లో వీటిపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కోనసీమలో గ్రామీణ వాతావరణం అనుభూతి చెందేలా హోమ్ స్టేలను అభివృద్ధి చేయాలని, ఎన్‌ఆర్‌ఐలు కూడా ఇందులో పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ హోమ్ స్టేలు అన్నీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా చూడాలన్నారు. బుధవారం సచివాలయంలో పర్యాటక శాఖపై సీఎం సమీక్షించారు. విశాఖ, విజయవాడ, అమరావతి, తిరుపతి, అనంతపురం, కర్నూలు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో నిరంతరం ఏదోక టూరిజం ఈవెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం గదుల నిర్మాణం, నూతన ప్రాజెక్టులు, పర్యాటక ఉత్సవాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించాలని సీఎం చెప్పారు. నిర్దేశిరచిన గడువులోగా వేర్వేరు పర్యాటక ప్రాంతాల్లో బస కోసం హోటల్ గదులను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 మార్చి నాటికి రాష్ట్రంలో 10 వేల గదులు అందుబాటు-లోకి రావాలని సీఎం సూచించారు. అలాగే 2029 నాటికి 50 వేల గదుల లక్ష్యాన్ని కూడా చేరుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు స్థలాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. పోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక ప్రాంతాలు, టౌన్ షిప్ లతో పాటు- పర్యాటకంగానూ అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. అనంతపురంలో డిస్నీ వరల్డ్ సిటీ- ఏర్పాటు- చేసేందుకు ఆ సంస్థ ప్రతినిధుల్ని సంప్రదించాలని అధికారులకు సీఎం చెప్పారు. కొండపల్లి ఖిల్లా లాంటి ప్రాజెక్టులను దత్తత తీసుకునేలా ప్రైవేటు- భాగస్వాములను గుర్తించాలన్నారు. ఉండవల్లి గుహల వద్ద లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు-తో పాటు-, చింతపల్లిలో ఎకో టూరిజం, కుప్పంలో ఏనుగుల సఫారీ, విశాఖలో డాల్ఫిన్ షో వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వివిధ పథకాల కింద రాష్ట్రంలో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. స్వదేశ్ దర్శన్ పథకం కింద బొర్రా గుహలు, అరకు, లంబసింగిలో పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం చెప్పారు. సూర్య లంక బీచ్ ఎక్స్ పీరియన్స్ ప్రాజెక్టు పనులను రూ.97 కోట్లతో చేపట్టామని.. 2026 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రసాద్ పథకం కింద సింహాచలం, అన్నవరం దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులపైనా సీఎం ఆరా తీశారు. గండికోట టెంట్ సిటీని వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తైడ, అరకు, గండికోట, సూర్యలంక, బ్రిడ్జిలంక, లంబసింగి వంటి ప్రాంతాల్లో టెంట్ సిటీలను ఏర్పాటు-చేయాలని సూచించారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కింద హేవ్ లాక్ బ్రిడ్జిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రాజెక్టును పర్యాటకులకు అందుబాటు-లోకి తేవాలన్నారు. రాజమండ్రిని స్పెషల్ టూరిజం హబ్ గా చేపట్టేలా ప్రాజెక్టులను తీసుకువచ్చే అంశం మీద దృష్టి సారించాలని సూచించారు. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఆకర్షణీయమైన బీచ్ ఫ్రంట్ లను గుర్తించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హెలీ, సీప్లేన్ టూరిజానికి సంబంధించి విజయవాడ-శ్రీశైలం, గండికోట-బెంగుళూరు, విశాఖ-అరకు లాంటి కొత్త మార్గాలను కూడా గుర్తించాలని స్పష్టం చేశారు. కోనసీమలో కాటేజ్ లైఫ్, విలేజ్ లైఫ్ వచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. సీ క్రూజ్ ప్రాజెక్టులతో పాటు-రివర్ క్రూయిజ్ ను కూడా ప్రోత్సహించాలన్నారు. మరోవైపు విజయవాడలో దసరా ఉత్సవాలను మైసూరు ఉత్సవాల తరహాలోనే నిర్వహించేందుకు ప్రణాళిక చేసినట్టు-అధికారులు తెలిపారు. సెప్టెంబరు 22 తేదీ నుంచి అక్టోబరు 2 తేదీ వరకూ విజయవాడలో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం సూచించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే వేర్వేరు ఈవెంట్ల సమయంలో ఆయా పట్టణాలు, నగరాల్లో పండుగ శోభ వచ్చేలా విద్యుత్ దీపాలంకరణతో పండుగ శోభ వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు.

ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారెంటీ అన్నారు..

# యూరియా బస్తా కూడా ఇవ్వలేకపోతున్నారు



మొదటి పేజీ తరువాయి

నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబోమంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా వీరిలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? అన్నారు. ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి.. ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ వీరీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం' అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. మరో వైపు ప్రైవేటు వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటున్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. దీనికి కారకులు వీరీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో ఆర్‌బికెల ద్వారా 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే సప్లై చేశాం. మార్కెట్ రేటు కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆ పని చేయలేకపోతున్నారు? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీకొచ్చే కవిరీషన్ల కోసం కాదా? అన్నారు. మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు అమ్ముకున్నారు. ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు వీరీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది. మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా మీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?' అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మేం ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు ఖర్చు చేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు. కానీ, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ (పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసం చేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు- పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అది కూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటుంబాలకు ఎగ్గొట్టారు. అందుకే 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' అంటూ ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ ఎండగట్టారు.

## యూరియా కొరత తీర్చడంలో విఫలం

మొదటి పేజీ తరువాయి

విజయమ్మను జగన్ అవమానించారంటూ విషప్రచారం చేయించారు. జగన్ వ్యక్తిత్వ హననానికి లోకేష్ పాల్పడుతున్నాడని విమర్శించారు. లోకేష్ కు సొంత దమ్ము లేకపోయినా.. ముఖ్య మంత్రి కొడుకు కాబట్టి రాజకీయం చేస్తున్నాడు. జగన్ సొంత పార్టీ పెట్టి రాజకీయం చేస్తున్నారు. చంద్రబాబును కలవాలంటే లోకేష్ అపాయింట్‌మెంట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. లోకేష్ శని, ఆదివారాలు ఎక్కడికి వెళ్తున్నాడో త్వరలో చెప్తానన్నారు. లోకేష్ సంస్కార హీనుడని.. జూనియర్ ఎన్టీఆర్ తల్లిని తిట్టించాడన్నారు. జూనియర్ ఎన్టీఆర్ కు భవిష్యత్తులో తనకు పోటీ వస్తాడని లోకేష్ భయపడుతున్నాడు. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కొరతే లేదంటు-న్నారు. గ్రామాల్లో కొచ్చి చూస్తే యూరియా లేక రైతులు ఎలా ఇబ్బంది పడుతున్నారు వాస్తవాలు తెలుస్తాయన్నారు. జగన్ పిలుపుమేరకు ఈనెల తొమ్మిదిన రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయాల ముందు యూరియా కొరతపై నిరసన తెలుపుతామన్నారు అంబటి.

## ప్రతిపక్ష హోదా ఇవ్వండి.. అసెంబ్లీలో తేల్చుకుంటాం

మొదటి పేజీ తరువాయి

లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు- పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు. 9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ- సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఊగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ-? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు- అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు- అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.

# రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ.



## డిఎంహెచ్వో ధనరాజ్.

**రాయపోల్,సెప్టెంబర్3:** మండల కేంద్రం రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్వో) డా.ధనరాజ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,ఔషధాల సరఫరా, సిబ్బంది హాజరు,శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.వైద్య సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు.మండలం లోని కొత్తపల్లి గ్రామం లో 14 ఏండ్ల బాలునికి డెంగీ లక్షణాలు ఉన్నాయని తెలుపగా ఆ గ్రామాన్ని సందర్శించారు. బాలుడికి ఎలిసా పరీక్షలు నిర్వహించి డెంగీ లేదని నిర్ధారించారు.గ్రామంలో ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శి పరమేశ్వర,ప్రజలకు సూచించారు.అలాగే తాగునీరు,రికార్డుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. అధికారులు లోపాలు ఉన్న చోట వాటిని తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు.గ్రామీణ ప్రజలకు సమయానికి సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీకాంత్, డా.మహారాజ్,సిబ్బంది శ్రీనివాస్, ప్రియాంక,వినోదకుమారి,ప్రవీణ్,లింగం తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపరుల ఆస్తులు జప్తు చేసి. ప్రభుత్వ పథకాలకు ఉపయోగించాలి.

## కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి..



**సమయంలో వరంగల్ జిల్లా రిపోర్టర్..** ఈరోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత గారు ప్రెస్ మీట్ లో నిజా నిజాలు చెప్పినారు హరీష్ రావు సంతోష్ రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అవినీతిపరులని కవిత గారు చెప్పినారు తక్షణమే వీరుపై సిబిఐ ఎంక్వయిరీ వేసి నిజంగాదార్థాలు బయటికి తీసి వీరిని తక్షణమే శిక్షించాలని వీరి అవినీతి సంపాదించిన డబ్బులు అన్ని ఆస్తులను రికవరీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఉపయోగించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కోరినారు. ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుమ్మరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం తిప్పలు. క్యూ లైన్ లో చెప్పులు.






**రాయపోల్,సెప్టెంబర్3:** రైతులకు ప్రతిరోజు యూరియా తిప్పలు తప్పడం లేదు. మండల కేంద్రం రాయపోల్ లో మండలంలోని వివిధ గ్రామాల రైతులు మూడు రోజులుగా యూరియా కోసం వేసి చూస్తూనే ఉన్నారు. బుధవారం ఉదయం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రానికి 460 బస్తాల యూరియా రావడంతో రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్యూ లైన్ లో నిలబడి ఓపిక నశించి క్యూ లైన్ లో చెప్పులు పెట్టారు. వ్యవసాయ శాఖ అధికారులు లారీ లోడు రాగానే టోకెన్లు అందజేసి ఒక్కొక్కరికి ఒక్కొక్క బస్తా చొప్పున యూరియా పంపిణీ చేశారు. యూరియా బస్తాల కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రైతులందరికీ సరిపడే విధంగా యూరియా అందించాలని రైతులు వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు గ్రామాలకు వెళ్లి,

# జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ప్రశ్నించాలి

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..**కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎక్కడా అని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీంచాలి సమావేశంలో మాట్లాడుతూ

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వెల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరికి వస్తున్న సమయంలో విద్యార్థులు నిరుద్యోగులు మహిళలు అందరూ పల్లె బాట పట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదించాల్సిన అవసరం ఉందని అన్నారువిద్యార్థులు:-గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అంతా ఏకమై వారిని ఎలక్షన్లో బొందపెట్టి ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసి విద్యార్థుల ను నమ్మించి గొంతు కోసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు నిరుద్యోగులు:-గత ప్రభుత్వంలో అనేక ఉద్యమాలు చేసి నిరుద్యోగ జేఏసీ ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులు అందరూ ఓటు వేయాలని ప్రచారం చేసి గద్దనెక్కించుకుంటే ఈరోజు నిరుద్యోగుల గురించి పట్టించుకోకుండా జాబ్ క్యాలెండర్ వెయ్యకుండా దివాలా తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క నిరుద్యోగి నిల




దీయాల్సిన అవసరం ఉంది. మహిళలు:- కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు మహిళలకు స్కూటీ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి కాంగ్రెస్ పార్టీ అధినేత అయిన రాహుల్ గాంధీతో స్కూటీలు ఇస్తాము అని చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు స్కూటీల ఊసే లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఒక్క మహిళా కన్నా స్కూటీ ఇచ్చిందా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం.ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు ప్రతాప్, అజయ్, వెంకటేష్ ,చౌదరి ,శ్రీకాంత్, మహదేవ్ ,టికాజి, రాజు, గణేష్, శివ,శ్రావణ్ పాల్గొన్నారు.


# గజ్వేల్ టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రాజిరెడ్డిపల్లి కాయితి రాజు



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 3** : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ గజ్వేల్ టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నూతనంగా కాయితి రాజుని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నియమించింది.ఈ సందర్భంగా కాయితి రాజు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి గజ్వేల్ టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమించినరాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డికి, గౌరవనీయులు పెద్దలు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుకి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎన్నారై గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి కి అలాగే సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఫారూక్ జానీకి ధన్యవాదాలు తెలియచేసారు.నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటా అని అన్నారు.

# ఎల్లమ్మబండలో ఘనంగా గణపతి పూజలు.

- తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 3 సమయం న్యూస్.:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజక వర్గం ఎల్లమ్మబండా, చందానగర్. మియాపూర్. గణేష్ మం డపాలను సందర్శించి గణేష్ కమిటీ భక్తులను కలుసుకొని అన్నదాన కార్యక్రమాలలో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు, గణేష్ కమిటీ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# దశాబ్దాల నుంచి క్రికెట్‌యే జీవితం

- అతడే మహమ్మద్ మతీన్



**ఖమ్మం, సెప్టెంబర్ 3 : (సమయం న్యూస్)** మహమ్మద్ మతీన్ అంటే క్రికెట్, క్రికెట్ అంటే మతీన్... దశాబ్దాల నుంచి క్రికెట్ యే తన జీవితం గా ఖమ్మం జిల్లా క్రికెట్ ప్రపంచం లో అంకిత భావం తో యువతను క్రికెట్ శిక్షణ ఇస్తున్నా...... మహమ్మద్‌మతీన్ కు ఇప్పటి వరకూ స్వంత ఇల్లు లేక పోవడం విశేషం. ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో 1992 నుండి గ్రామీణ ప్రాంతాల కు చెందిన యువతకు క్రికెట్ లో శిక్షణ ఇస్తున్నారు. సమయం ఉమ్మడి జిల్లా ప్రతినిధి యండి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో..... పలు విషయాలు వెల్లడించారు. మన దేశంలో క్రికెట్ కు గల ఆదరణ నేపథ్యం లో గ్రామీణ ప్రాంతాల యువత క్రికెట్ పట్ల ఎక్కువ మక్కువ చూపిస్తున్నారని తెలిపారు. సెలక్షన్ సమయం లో పైరవి ల కారణంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారికి అవకాశాలు దక్కడం లేదన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఉమెన్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా పని చేస్తున్న మమ్మద్ మతీన్ 1992లో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లాలో క్రికెట్ టోర్నమెంట్లకు, శిక్షణకు శ్రీకారం చుట్టారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లను నిర్వహించిన ఘనతతో పాటు రంజి స్థాయి క్రికెట్ లో తన నుంచి తర్ఫీదు పొందిన క్రికెటర్లు ప్రాతినిధ్యం వహించడంపట్ల మతీన్ సంతోషం వ్యక్తం చేస్తూ.. గ్రామీణ క్రీడాకారులకు అవకాశాలు రాకపోవడంపై అసంతృప్తి ప్రకటించారు. తన దగ్గర శిక్షణ పొందిన అనేకమంది క్రీడాకారులు స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగ అవశాలు పొందడంపై సంతోషం ప్రకటిస్తూ.., ఇటీవల తనకు బెస్ట్ ఆర్గనైటర్ గా ప్రభుత్వం తరుపున జిల్లా కలెక్టర్ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. క్రీకెట్ కే తన జీవితం అంకితమైందని, తన చివరి శ్వాస వరకు క్రీకెట్ లోనే కొనసాగుతానని అన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటాం

# అభివృద్ధి పనులే మా లక్ష్యం

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి
- కానుకుంటలో వైకుంఠ రథం అందజేత
- బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన

**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 3,(సమయం)** :ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రజల అభివృద్ధి మా లక్ష్యం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం రెండు ముఖ్యమైన కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో వైకుంఠ రథాన్ని అందజేశారు. అలాగే మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి సొంత నిధులతో నూతన బస్ స్టాప్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలు తీర్చడం, అభివృద్ధి పనులు చేయడం మా ప్రధాన లక్ష్యం అని అన్నారు. వైకుంఠ రథాన్ని అందజేయడం ద్వారా గ్రామ ప్రజలకు కష్ట సమయాల్లో అండగా నిలుస్తుందని




తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కానుకుంట గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు తన సొంత నిధులతో నూతన బస్ స్టాప్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, తుపాకులరాజు, మంగయ్య ముద్రిక చారి,క్యాతం బాల్రెడ్డి, చౌదరి శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, దామోదర్ రెడ్డి,పద్మా రెడ్డి, విశాల్ గౌడ్, భార్గవ్ చారి,శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు,మంగయ్య, గోపాల్, మహేష్, వెంకటేష్, కాంతారావు, యాదయ్య, సత్తయ్య, ప్రకాష్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత ఆదునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

**● రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**దుద్యాల మండలం:సెప్టెంబర్ 3: (సమయం న్యూస్):** బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేట పరిసరాల్లో నూతనంగా నిర్మించే అధునాతన సాంకేతిక కేంద్రానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4000 కోట్ల రూపాయలతో ఏటీసీ, ఐటిఐ లను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. 7 కోట్ల 20 లక్షల వ్యయంతో హకీంపేటలో చేపట్టే ఆధునాతన సాంకేతిక కేంద్రం ద్వారా యువత భవిష్యత్తును మార్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. భవన నిర్మాణమే కాకుండా అధునాతన యంత్రాల కొనుగోలు కోసం 36 కోట్ల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు అందుబాటులో ఉండే విధంగా ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. యువత సాంకేతిక రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ఉపాధి పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. యువత సాంఘిక రంగాన్ని మంది పుచ్చుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం చాలా సులభం అని మంత్రి అన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువతను ప్రోత్సహిస్తూ ఏటిసిల్లో చేరే విధంగా చూడాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచి తెలిపారు. భూమి



పూజ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జోనల్ మేనేజర్ కవిత, ఏటిసి ప్రిన్సిపల్ కన్వీనర్ నరేంద్రబాబు, ఏటీసీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ , తహసిల్దార్ కిషన్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో ప్లాట్ల ఈ -వేలానికి సంబంధించి ప్రీ-బిడ్ మీటింగ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 3(సమయం న్యూస్) :** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) ఆధ్వర్యంలో 18.9.2025 బాచుపల్లిలోని 70 ప్లాట్ల ఈ-వేలానికి ముందు ప్రీ-బిడ్ మీటింగ్ 03.09.2025న మధ్యాహ్నం 12:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు బాచుపల్లి లేఅవుట్ ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీ శ్రీకాంత్ రెడ్డి వేలంపాట ప్రక్రియను సవివరంగా వివరించారు. MSTC ప్రతినిధులు ఈ-వేలంపాట విధానం గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు. అలాగే, KPMG ప్రతినిధులు ఈ ప్రాంతంలోని వ్యూహాత్మక ప్రాధాన్యతలు మరియు భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై ప్రత్యేకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న వారి నుండి వచ్చిన సందేహాలకు HMDA మరియు MSTC అధికారులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు HMDA అన్ని ఏర్పాట్లు చేసింది. HMDA ఎగ్జిక్యూటివ్ ఇం జినీర్ శ్రీ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ సత్య ప్రసాద్, పబ్లిక్




రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కె. శ్రీకాంత్ రెడ్డి, ప్లానింగ్ మరియు ఇంజినీరింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్రీ-బిడ్ మీటింగ్ విజయవంతంగా ముగిసింది మరియు ప్రజల నుండి విశేష స్పందన లభించింది .

# కేసీఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారు వంటేరు ప్రతాపరెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 3:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావద్దని కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ కుట్రపల్లి రేవంత్ రెడ్డి కి ఎన్నికల గా ఉంటే ముందే ఎలక్షన్ల కోసం డబ్బులు ఫండింగ్ చేశారు కుట్ర చేశారు ప్రధాని నరేంద్ర మోడీ వైఫల్యాలను , అసమర్థతను కేసీఆర్ వెలిత్తి చూపినందుకే నరేంద్ర మోడీ రేవంత్ రెడ్డి ఒకటే కేసీఆర్ పై , కెసిఆర్ కుటుంబంపై బిఆర్ఎస్ పార్టీపై కుట్రలు చేస్తున్నారుబిజెపి , కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కలిపి కేసీఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలని కవితమ్మ ను ముందుకు నెట్టారు అన్నారుకవితమ్మ కేవలం తను మాట్లాడిన ప్రెస్ మీట్ లో తన పర్సనల్ ఏజెండా కోసమే మాట్లాడిందని ఎక్కడ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం మాట్లాడలేదని అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని మంత్రులను సమస్యలపై చెండాడుతున్న చీల్చి చెండాడుతున్న హరీష్ రావును టార్గెట్ చేస్తూ కవితమ్మ మాట్లాడిన మాటలను ఖండించారు ఈరోజు రాజకీయంగా లబ్ధి పొందటానికి మాత్రమే కవితమ్మ అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారునరేంద్ర మోడీ అసమర్ధ పాలనను విధానాన్ని ఎండగట్టిన నాయకుడు కేసీఆర్ కాబట్టి కెసిఆర్ పై కక్ష కట్టి దేశంలో రాజకీయ పార్టీలను ఒక్కటి చేసే దమ్మున్న నాయకుడు కేసీఆర్ కాబట్టి టిఆర్ఎస్ ఎక్కడ అధికారంలో వస్తుందో అనే భయంతో కేంద్రంలో ఎక్కడ అధికారం పోతుందో అనే భయంతో బిజెపి నరేంద్ర మోడీ రేవంత్ రెడ్డి ఒకటయ్యారని తెలిపారు, కెసిఆర్ను బద్నాం చేయడానికి ఏమి దొరకకుండా తెలంగాణ ప్రజల జీవనాధార కాళేశ్వరంపై కుట్రలు పనుతూ సిబిఐ పేరిట డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కవితమ్మ కు వెనుక నుండి సపోర్ట్ చేసి కవిత ను తెర మీదికి తీసుకువస్తూ కెసిఆర్ కుటుంబాన్ని అప్రతిష్ట పాలు విచ్ఛిన్నం చేయాలని, బిఆర్ఎస్ లేకుండా చేయాలని దురాలోచనతో నరేంద్ర మోడీ రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, బొల్లారం ఎల్లయ్య, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు, నవాజ్ మీరా, కర్ణాకర్ రెడ్డి,నూనె కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, కౌన్సిలర్లు బబ్బూరి రజిత, బాలమణి, మరికంటి కనకయ్య, పంబాల శివ, బొగ్గుల చందు, ఆంజనేయులు అప్షన్ ఉమర్, నాయకులు సంతోష్ రెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, సంతోష్, సర్పంచులు దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి యూత్ అధ్యక్షుడు స్వామి చారి తదితరులున్నారు

# సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలకు లబ్ధి

**● నూనె కుమార్ బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు.**



**సమయం న్యూస్ సెప్టెంబర్ 3 :** సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు. బుధవారం రోజురోజు కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో బిఆర్ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షులు గోనే శ్రీనివాస్ తో కలిసి బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులైన దుద్దెడ గ్రామానికి చెందిన గజ్వేల్ అరుణ గారి భర్త మల్లేశం కు 25000 సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాల్లో ఒక వరం లాగా పని చేస్తుందని దీన్ని నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు ఉపయోగించుకోవాలని సూచించారు. ఏదైనా అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నట్లయితే డిశ్చార్జ్ అయిన తర్వాత ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటే కొంత ఆర్థిక సహాయంగా ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే తెలంగాణ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి జరుగుతుందని అన్నారు. ఈ సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి, మాజీ మంత్రి హరీష్ రావుకి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి, బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రాల కనకయ్య యాదవ్, గాదగోని రాకేష్ గౌడ్, మెరుగు శివకుమార్, భూనాద్రి రంజిత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజు గణనాధునికి ఘనంగా పంచామృతాభిషేకం



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** వరంగల్ నగరం లో 10వ డివిజన్ బెస్తవాడ లో శివపుత్ర గజానన మండలి ఆధ్వర్యంలో వినాయకుడికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చంద్రగిరి కిషోర్, అంబటి రణధీర్, శ్రవణ్, చెన్నబోయిన ప్రవీణ్ కుమార్, పాక వినీత్, సన్నీ, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మట్టి గణపతి మహా గణపతి

**● ఎమ్మెల్సీ యాదవ రెడ్డి**



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 3 :** మట్టి గణపతి మహా గణపతి అని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జగ్గయ్యగారి శ్రీనివాస్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, రమేష్,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రాజారాం, లయన్ నేతి శ్రీనివాస్, దోమకొండ సురేందర్,ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రాయపోల్ ఎంపీడీవో సోమిరెడ్డి బాధ్యతలు స్వీకరణ.



**రాయపోల్ :** రాయపోల్ ఎంపీడీవోగా సోమిరెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన ఎంపీడీవో బాలయ్య రిటైర్ కావడంతో చిన్నకోడూరు మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న సోమిరెడ్డిని ఇన్చార్జ్ ఎంపీడీవో గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రభుత్వ పథకాలను ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం తన ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. మండల సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ముత్తలిబ్, ఎపిఓ రాములు, టెక్నికల్ అసిస్టెంట్ రవి తదితరులు ఉన్నారు.

# ప్రతీ ఒక్కరూ పచ్చదనం, పరిశుభ్రత పాటించాలి.



**రాయపోల్,సెప్టెంబర్3:** ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామ లో 14 ఏండ్ల బాలునికి డేగ్యు లక్షణాలు ఉన్నాయని తెలుసుకొని గ్రామాని సందర్శించిన సందర్శించారు. గ్రామంలో పంచాయతీ నిర్వహణతో పాటు పరిశుభ్రతా పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సమస్యలను ఆరాతీశారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. చుట్టుపక్కల చెత్త పేరుకుపోకుండా శుభ్రత పాటించాలి. మస్కిటో కాయిల్, నెట్‌లు వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటేనే వ్యాధులు రాకుండా నివారించవచ్చని, పంచాయతీ స్థాయిలో ప్రతి వారంలో ఒకసారి శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామంలోని తాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారి పరిస్థితులను కూడా పరిశీలించారు. ప్రజల సహకారంతోనే ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమిరెడ్డి, సెక్రెటరీ పరమేశ్వర తదితరులు ఉన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

- డాక్టర్ దేశబోయిని నర్సింహులు



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 3 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామంలో యువత గ్రామస్థుల ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షకు కృషిచేస్తున్న నిర్వహకులను సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ దేశబోయిని నర్సింలు నిర్వహకులను ప్రతినిధులతో కలిసి సన్మానించి జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం రసాయనాలు రంగులు లేని మట్టి గణపతులను పూజించాలని ప్రజల్లో చైతన్యం చేయవలసిన అవసరం ఉందన్నారు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతుల వల్ల పర్యావరణానికీ హానికలిగే ప్రమాదం ఉందన్నారు ముఖ్యంగా చెరువులు కలుషితమై జలచరాలకు ప్రమాదం ఉందని అదేవిదంగా మానవాలికీ అనేక రోగాలు వచ్చే అవకాశమున్నారు మట్టి గణపతులను ఏర్పాటుచేసుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి కుమార్, తలారి కరుణాకర్, శ్రీరామ్ కనకరాజు, గుంటుపల్లి అఖిల్, తలారి శాంతయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# "సురేష్ కుటుంబానికి ఎమ్మెల్యే నాయిని భరోసా..

● డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు అందిస్తానని బాధిత కుటుంబానికి చేయూత...



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్ రఘునాథ్ కాలనీకి చెందిన తెలుకల పెల్లి సురేష్ గారి ఇల్లు ఇటీవల విద్యుత్ ఘాతంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు స్పందించారు. ఈరోజు స్థానిక నాయకులతో కలిసి సురేష్ నివాసానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, ప్రమాదానికి దారితీసిన కారణాలను సమగ్రంగా తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సురేష్ కుటుంబానికి తక్షణ సహాయం అందజేశారు. కేవలం ఆర్థిక సహాయంతోనే ఆగిపోకుండా, భవిష్యత్తులో ఈ కుటుంబానికి స్థిరమైన ఆధారం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు హామీ ఇస్తూ, సురేష్ కుటుంబాన్ని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ డివిజన్ అధ్యక్షులు పూర్ణ నాయకులు చెన్నమల్లు,బొమ్మ సురేష్, పద్మ,రఫి, బాల కృష్ణ, గొర్రె మహేష్, పృధ్వి, కొట్టె ఆశ శ్రీనివాస్, సతీష్, సుకుమార్, నటేష్, దినేష్, శ్రీకాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రీయల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ అపూర్వ వృద్ధి

● GHMC టౌన్ ప్లానింగ్ వెల్లడి

**హైదరాబాద్ సెప్టెంబర్ 03 సమయం న్యూస్).** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన అభివృద్ధిని సాధిస్తోందని, ఈ రంగంలో కొన్ని వర్గాల నుంచి వస్తున్న ఆరోపణలు నిరాధారమని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) టౌన్ ప్లానింగ్ విభాగం స్పష్టం చేసింది. ప్రభుత్వ విధానాలు, మౌలిక సదుపాయాల కల్పనతో నగరం యొక్క రియల్ ఎస్టేట్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతోందని GHMC తెలిపింది.

కీలక గణాంకాలు:ఆదాయంలో భారీ వృద్ధి: ఏప్రిల్ 2025 నుండి జూలై 2025 వరకు GHMC టౌన్ ప్లానింగ్ విభాగం 399.61 కోట్ల అదనపు ఆదాయాన్ని ఆర్జించింది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 90 శాతం అధికం.

నిర్మాణ అనుమతులు, OC ల జారీ: ఇప్పటి వరకు 4,389 ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయబడ్డాయి. అదేవిధంగా, నిర్మాణం పూర్తైన 1,008 ఇళ్లకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లను (OC) జారీ చేయడం జరిగింది.

ప్రగతికి ప్రధాన కారణాలు:'బిల్డ్ నౌ' విధానం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'బిల్డ్ నౌ' విధానం నిర్మాణ అనుమతులను సులభతరం చేసింది. దీనివల్ల ప్రాజెక్టుల ప్రారంభం, పూర్తి త్వరితగతిన జరుగుతున్నాయి. T-రైసింగ్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన: ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (HCT) ద్వారా చేపడుతున్న ఫ్లైఓవర్లు, అండర్ పాసులు, గ్రేడ్ సెపరేటర్ల నిర్మాణాలు నగరంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. పెరిగిన పునఃవిక్రయాలు (Resales): కొత్త ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీతో పాటు, పునఃవిక్రయాల కొనుగోళ్లు పెరగడం కూడా మార్కెట్ క్రియాశీలతకు నిదర్శనం. ఎఫ్.డి.ఐ.లను ఆకర్షించడం: నూతన విధానాల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (FDI) ఆకర్షించడం వలన రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెరిగాయి. GHMC ఇచ్చిన ఈ గణాంకాలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పురోగతిని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక చర్యల ఫలితంగానే ఈ అభివృద్ధి సాధ్యమైందని టౌన్ ప్లానింగ్ విభాగం పేర్కొంది.

# సెప్పంగ ఇనపోతే ..సెడంగ చూడాలే

- సొంత కుటుంబంలో రగిలిన చిచ్చు...
- ఎవరు చేసుకున్న కర్మ వారనుభవించక తప్పదు...
- బి ఆర్ ఎస్ లో జీర్ణించుకోలేని కెసిఆర్...
- చేసిన తప్పులన్నీ కక్కిస్తున్న కవితక్క...



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 3 సమయం న్యూస్ :** సెప్పంగ ఇనపోతే... రామ సెడంగా సూడాలే... అన్న పాటలాగే బి ఆర్ ఎస్ పరిస్థితి ఇంటి కొట్లాటలు బయటికి రావడంతో పదిమందికి అలుసుగా మారిపోయినట్లయితే కెసిఆర్ మాత్రం ఏం చేయగలడు...? కవితక్క లొల్లికి కెసిఆర్ ఫామ్ హౌస్ కి వెళ్లిపోయాడు, ఎవరెవరు ఎంతెంత తిన్నది ఎక్కడ ఏమి చేసింది. కవితక్క బయట పెట్టడానికి సిద్ధం కావడంతో హరీష్ రావు, ఇంటి కుటుంబ సభ్యులు ఒకరికి ఒకరు పట్టుకొని ఏడ్చే సమయం వచ్చింది, ఇంత జరుగుతుందని కేసీఆర్ కలలో కూడా అనుకోలేని దుస్థితి లేకపోలేదు, అన్న,మామ, పాల కుంభకోణాలు, కవితక్క బట్ అబ్బాయిలు చేయడంతో భయాందోళనకు గురవుతున్నారు, అన్న నా సంగతి ఇక్కడ బయటపడుతుందోనని బిక్క ముఖం వేసి చూస్తున్నాడు, ఇలా జరగడం ఒక పార్టీలో చిన్న విషయం కాదని భావించవచ్చు, ఇది ఒక కుటుంబంలో జరిగిన యదార్థ సంఘటన, ఇలాంటి సంఘటనలు పార్టీ కార్యకర్తలు, కొంతమేరకు చీలికలు తెచ్చినట్లుగా భావించవచ్చని పబ్లిక్ టాక్, ఏది ఏమైనా కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర విభజన కోసం 60 సంవత్సరాలుగా పోరాటం చేసి ఉన్నదంతా పూసిపాయే మనసేమో కరిగిపాయే.. అన్నట్లుగా ఫామ్ హౌస్ కు వెళ్లి ముఖం చాటేసుకున్నాడు, ప్రస్తుతం కవితక్క పరిస్థితి ఏమిటని ఆలోచించకుండా నేను కొంత నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది, అలాగే ఆమె కొత్త పార్టీ పెడతామని నిర్ణయాలు తీసుకున్నట్లు సర్వత్రా విమర్శలు వస్తున్నాయి, అలాగే ఏది ఏమైనా కొంత వరకు మాత్రం వీళ్ళ ఇంటి గుట్టురట్టు కావడానికి వీళ్ళే బయట చెప్పుకున్నారు, దీంతో కార్యకర్తల్లో అలుసుగా దొరికిపోయింది, దీనివల్ల కాంగ్రెస్, బిజెపికి ఒరిగిందేమైనా ఉందా అనుకుంటే సస్పెండ్ లో ఉన్నట్లు తెలుస్తోంది, కాకపోతే కవితక్క మాత్రం బిజెపికి వెళతున్నట్లు విమర్శలు వస్తున్నాయి, ఎంతటి కార్యకర్త అయినా ఎమ్మెల్యే అయినా ఇంటి గుట్టు బయటపడడంతో ఇదే వీక్నెస్ దొరికిపోతుంది, జాగ్రత్త కార్పొరేటర్లు మీ పరిస్థితి కూడా అంత తెలుసుకొని ముందల పెడితే ఈగలవాలే పరిస్థితి వస్తుంది, జాగ్రత్త సుమీ గిట్ల అయితది చూడుండ్రి, ఎవరిని నమ్మాలో ఎక్కడ నమ్మాలో పార్టీలోని అంతర్గత కుమ్ములాటలే బజారుకెక్కడంతో ఒక ఉద్యమ కారుడిగా కేసీఆర్ పార్టీని నిలదొక్కుకోవడం కష్టతరమైన విషయమే, అసలు కథ ఇంక ముందుంది వేచి చూద్దాం మరి,

# అన్నదాతలు..కేంద్రం మెడలు వంచి యూరియా తీసుకువద్దాం..సంఘటితం కండి.

● తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్ డిమాండ్.





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 3 సమయం న్యూస్, (కే.బి. రాజు):** రైతులారా సంఘటితం కండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప.. రైతులకు యూరియా పంపిణీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరిపేట జైపాల్ ధ్వజమెత్తారు, బుధవారం ఆయన ప్రత్యేక ఛాంబర్ లో మాట్లాడుతూ కేంద్ర సమస్యను ప్రభుత్వంపైకి నెట్టి తప్పించుకోవడానికి విష్ యు ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు, తెలంగాణలో బిజెపి ఎంపీలు ఎంతోమంది ఉన్నా అన్నదాతలను యూరియా విషయంలో ఆదుకోవడానికి ముందుకు రాకుండా ప్రభుత్వం పైన తప్పులు వేయడం ఎంతవరకు సమంజసమని జరిపేట జైపాల్ ప్రశ్నించారు, గత రెండు సంవత్సరాల నుండి రైతులను ప్రధాని మోడీ పట్టించుకున్న పాపాన పోలేదని, ఇప్పటికే రైతులు వ్యవసాయాలు చేసి వరి నాట్లు వేసిన వారికి నేటి వరకు యూరియా పంపిణీ చేయకపోవడంతో అర్థం చేసుకోలేని కొంతమంది రైతులు రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలే కదా అన్నట్లుగా భావిస్తున్నారని, హైదరాబాదులో యూరియా తయారు కాదని, కేంద్ర ప్రభుత్వం అనుమతితో కేంద్ర ప్రభుత్వ నిధులతో యూరియా పంపిణీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఒకరి పైన ఒకరు విమర్శించుకుంటూ అన్నదాతలను నడి బజారులో క్యూ లైన్ లలో పెట్టి ఫోటోలు తీయించి కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు లాగుల చేతులు పెట్టుకొని తిరగడం సమంజసం కాదని దుయ్యబట్టారు, చలనం లేని కేంద్ర ప్రభుత్వాలతో ప్రభుత్వం ఎంతకాలం పోరాడాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఒకరి పైన ఒకరు తప్పులను నెట్టుకోవడమే పార్టీలు చేసే పని ఏనా అని పేర్కొన్నారు, కేంద్ర సర్కార్ తెలంగాణ 33 జిల్లాల అన్నదాతలను ఆదుకోవడానికి సిద్ధమై వేసిన పంటలు ఎండిపోకుండా తక్షణమే యూరియా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం




**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..**"జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన డీసీసీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు..

ఎమ్మెల్యే నాయిని కామెంట్స్ :-1200 మంది తెలంగాణ విద్యార్థుల ఆత్మలు కవిత రూపంలో మాట్లాడించాయి..నిజం మాట్లాడని నేతలు బి ఆర్ ఎస్ పార్టీలో కోకొల్లలుగా ఉన్నారు

అధికారంలో దోచుకున్న సొమ్ములను పంపకంలో వచ్చిన పంచాయతీ ఇదిపదేళ్ల క్రింద మీ ఆస్తులు ఎంత..

ఇప్పుడు మీ ఆస్తులు ఎంత

కాళేశ్వరం మీ హయాంలో కట్టింది వాస్తవమే,కూలింది కూడా వాస్తవమేకాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాముల అయినా అధికారుల ఇళ్ళలో సోదాలు చేస్తే వందల కోట్ల రూపాయల దొరికింది వాస్తవం కాదా

ట్రిబుల్ షూటర్ హరీశ్ రావు నాయకత్వంలో ప్రజల ఆస్తులను ట్రబల్ లో పెట్టారు..ఎమ్మెల్సీ కవిత నీ ఆరోపణలలో వాస్తవం ఉంటే సిబిఐ విచారణకు సాక్ష్యంగా ఉండాలి..కాళేశ్వరంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి వాదిస్తోంది..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి చిత్తశుద్ధి ఉన్న నాయకుడు..బినామీల పేర్లతో లక్షల కోట్ల అవినీతి చేసిన బి ఆర్ ఎస్ నేతలుఈమె చేసిన ఘనతకు ర్యాలీలు,ధర్నాలు చేయడం సిగ్గుచేటు..మొదటి నుంచి నేను మాట్లాడినప్పటికీ రాజకీయ అభియోగం అన్నారు

మీరు మాట్లాడింది సమర్థిస్తే తెలంగాణ వాదులంటారు..వ్యతిరేకిస్తే తెలంగాణ ఉద్యమ వ్యతిరేకులు అంటారు.తెలంగాణ స్వలాభం కోసం మాట్లాడితే రేవంత్ రెడ్డి గారిని చంద్రబాబు శిష్యుడు అని అంటున్న మీరు..

గతంలో హనుమంత్ రావు నాయకత్వంలో పనిచేసిన కేసీఆర్ ఎవరి శిష్యుడు??

బంగారు తెలంగాణ పేరుతో మీ ఇల్లు బంగారం చేసుకు ప్రజా ఆస్థిని,అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది మీరే..

మీ వ్యక్తిగత కుటుంబ విషయాలలో మాకు జోక్యం లేదు..మీరు కలిసి దోచిన ప్రతి రూపాయి తెలంగాణ ప్రజలకు పంచండి..ఉదయం పేరుతో అన్ని జిలాల్లో బి ఆర్ ఎస్ నేతలు సంపాదించిన ఆస్తులను అధరాలతో నిరూపించి ప్రభుత్వం జప్తు చేయాలని డిమాండ్..

వరంగల్ జిల్లా ప్రజలకు పిలుపునిస్తున్నా..

ఉద్యమం పేరుతో మా పిల్లలను బలిగొన్న నేతలకు తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నా..ఈ కార్యక్రమంలో KUDA చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,పులి అనిల్ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్లు జక్కుల రవీందర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ,లీగల్ సెల్ రాజ్ కుమార్ నాయకులు అంబేద్కర్ రాజు,బంక సంపత్,నాయిని లక్ష్మా రెడ్డి,పులి రాజు,మోహన్ రెడ్డి,నసీంజా,రహీమున్నీసా,శ్వేత మరియు డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం మానుకోవాలి

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..**– రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిబిఐకి అప్పగిస్తే.. హైకోర్టు స్టే చెంపపెట్టు లా ఉంది...

– 6 గ్యారంటీలను అమలు చేయడం చేతగాకే డైవర్షన్ పాలిటిక్స్..

– కాంగ్రెస్ ప్రభుత్వ రెండు సంవత్సరాల పరిపాలనలో అన్నిటిలో ఫెయిల్...

– కెసిఆర్ తో పెట్టుకుంటే అగ్గితో ఆజ్యం పెట్టుకున్నట్టే..

– రైతుల పొలాలు ఎర్రబాడుతుంటే కనీసం వారి యూరియా అందించలే ని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం..

– భారత రాష్ట్ర సమితి కుటుంబ పార్టీ కాదని.. తెలంగాణ ప్రజల పార్టీ అని మరోసారి సాటి చెప్పిన కేసీఆర్ గారికి ధన్యవాదాలు...

పర్వతగిరి మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

– రాజకీయ కుట్రలో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పై ఆరోపణలు సాగుతున్నాయని అన్నారు.

– రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి కమిషన్ల పేరుతో కాలం కలపడం తప్ప సంక్షేమాన్ని గాలికి వదిలేసారని మండిపడ్డారు.

– తెలంగాణ జల ప్రదాయని అయిన కాళేశ్వరం పై ఎలాంటి రిపోర్టు తీయడం చేతగాక ఎన్నికల పేరుతో మరో



డ్రామా కు తెరలేపిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల చేతిలో ఓటమి తప్పదు.

– తెలంగాణ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన పియుష్ ఘోష్ కమిటీ కాస్త పిసిసి కమిటీల తయారయిందని ఎద్దేవా చేశారు.

– కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అంతర్భాగమైన మేడిగడ్డలో రెండు పిల్లర్లు మాత్రమే కృంగిపోతే దాన్ని భూతద్దంలో చూపెట్టి మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయింది అన్నట్టు చూపెడితే నేడు 10 లక్షల క్యూసెక్కుల నీటిని సైతం తట్టుకొని ఉన్నదంటే దాని ప్రభావం తెలంగాణ ప్రజానీకానికి అర్థమయింది.

– యూరియా అంధక రైతులు అరిగోస పడుతున్నారని పంటలు ఎర్ర భారీ దిగుబడు తగ్గే అవకాశం ఉందని దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

– గత యాసంగి సీజన్కు గాను సన్న వడ్లకు బోనస్ కాస్త బోగస్ మాటలే అయ్యాయని బేషరతుగా రైతులకు బోనస్ వెంటనే విడుదల చేయాలని అన్నారు.

– భారీ వర్షాలతో ఇండ్లు మునిగిపోయి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాపాడాలని వేడుకుంటే.. మన తెలంగాణ ప్రజల ప్రాణాలను పక్కనపెట్టి గాలి మోటార్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోసం ఇతర రాష్ట్రాల్లోకి తిప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

– కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం లేకనే బిసి డ్రామాను తెరలేపి మరింత ఆలస్యం చేయాలని చూస్తుందని అన్నారు.

– ఎన్నికల డ్రామాలు రాజకీయ కుట్రలను పక్కనపెట్టి తక్షణమే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని లేనియెడల తెలంగాణ ప్రజానీకం చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

– హామీలు అమలు చేయకుండ స్థానిక సంస్థలకు వెళితే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు.

# తిరనున్న యురియా కొరత.

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ఎంపీల ధర్నాతో రాష్ట్రానికి చేరుకున్న యూరియా.
- ఎం, ఎల్, ఎ, కె ఆర్.నాగరాజు ప్రత్యేక చోరువతో మండలానికి చేరనున్న యూరియా
- బి ఆర్ ఎస్, బి జె పి చీకటి ఒప్పందాం తోనే రాస్త్రానికి యూరియా కొరత
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్:** రెండు మూడు రోజుల్లో సరిపడ యూరియా మన మండల రైతులకు వచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మన శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గారు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. యూరియా కొరత రావడానికి కారణం కేంద్రంలో పాలిస్తున్న బిజెపి పార్టీ అని, గతంలో సరఫరా



చేసింధీ కేంద్రమే ఇప్పుడు సరఫరా చేసేది కేంద్ర ప్రభుత్వమే. టిఆర్ఎస్ బిజెపి చీకటి ఒప్పందాన్ని పెట్టుకొని రైతులను మోసం చేసే విధంగా అన్ని రకాలుగా రైతులను దగా చేశారని కొద్ది రోజుల్లోనే వారి చీకటి ఒప్పందాలు బయటపడతాయని రైతులెవరు ఆందోళన చెంధవధని కావాల్సిన యూరియా గాని, సబ్సిడీ ఎరువులు గాని, సబ్సిడీ విత్తనాలు గాని, సబ్సిడీ పనిముట్లు గాని ఇచ్చే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గత ప్రభుత్వంలో రైతు మద్దతు ధర అడిగినందుకు బెడిలు వేసి జైలుకు పంపిన ఘన చరిత్ర టిఆర్ఎస్ పార్టీధని మా ప్రజా ప్రభుత్వం రైతులను రాజులు చేసే ప్రభుత్వమని ఆనాడు ఇందిరా గాంధీ గారు ఇందిరమ్మ భూములు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు కట్టించి, రైతులకు ఎడ్ల బండి, పశువులు, బావులు రైతులకు కావాల్సిన అన్ని రకాలుగా సాయం చేసిందన్నరు.ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో రైతు బరోసా, భూమిలేని రైతుకు సంవత్సరానికి ఇందిరమ్మ ఆత్మీయ బరోసా 12,000,రైతు రునమాఫీ, బోనాస్, పంట రునాలు,మద్ధతు ధర ఇచే విధంగా మా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు ప్రకటించినమో ఖచ్చితంగా ఇచ్చిన మాట నిలుపుకుంటామని తెలిపారు. ప్రతి అర్హునికి తెల్ల రేషన్ కార్డు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నమన్నారు.

రాబోయే రోజుల్లో అన్ని సంక్షేమ పథకాలు ప్రతి అర్హునికి అందే విధంగా మా గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, వివిధ హెూదాలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ సైనికులు పనిచేస్తారని దళారీ వ్యవస్థ లేకుండ ప్రతి అర్హునికి సంక్షేపదకాలు యిస్తామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కృత్రిమ మేధ లో A 1జర్నలిస్టు నైపుణ్యం పెంపొందుకోవాలి

**హైదరాబాద్ సెప్టెంబర్ 03( సమయం న్యూస్)..**

కృత్రిమ మేధలో (AI) జర్నలిస్టుల నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగాతెలంగాణ మీడియా అకాడమీ పనిచేస్తున్నది : చైర్మన్ కే.శ్రీనివాసరెడి ఏజెంటిక్ ఏఐ యుగంలో ఉన్నాం, ఏఐ పరిజ్ఞానం తప్పనిసరి కానీ,

ఏఐ వల్ల అనేక ప్రమాదాలు కూడా ఉన్నాయి : ఉడు ముల సుధాకర్ రెడ్డిబుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో కృత్రిమ మేధలో (AI), టూల్స్ % టెక్నిక్స్, వర్క్ షాపు ను తెలంగాణ మీడియా అకాడమీ, అదిరా (ADIRA) డాటా లీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్ కు చెందిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలకు సంబంధించిన దాదాపు 100 మందికి పైగా జర్నలిస్టులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో కూడా AIని విరివిగా వాడుతున్నారని అన్నారు. అందులో భాగంగా న్యూస్ రూములు పరివర్తన చెందినందున జర్నలిస్టులు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఏఐ ని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకొని రిపోర్టింగ్ లో సులభతరమైన పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చు అని ఆయన తెలిపారు. సాంకేతికత పై లోతైన నైపుణ్యం ఉన్న, ఇంటర్నేషనల్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి శిక్షణ నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ఏఐ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే



మన తెలంగాణలో జర్నలిస్టులకు ఏఐలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటి ప్రయత్నం అని ఆయన అన్నారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థి లాగా ఉండాలన్నారు. అదేవిధంగా తాను కూడా నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఏఐ శిక్షణలో భాగంగా ఏఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఏఐ పద్ధతులు, నియమ నిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. కృత్రిమ మేధ జర్నలిస్టుల వృత్తిలో భాగంగా తప్పనిసరి అయిందని, ఏఐ మనసును భ్రమింప జేసి తప్పుడు సమాచారాన్ని వివక్ష లాంటి సమాచారాన్ని అందించే ప్రమాదం ఉందన్నారు. తన వద్ద ఉన్న ఉదాహరణల ఆధారంగా ఏఐ అవుట్ పుట్ టూల్స్ కూడా జాతి, మత, వర్గ, లింగ భేదాలు కలిగించే కంటెంట్ ను అందిస్తాయన్నారు. ఆటోమేషన్ లో భాగంగా ఏఐ ఏజెంట్స్ వస్తున్నాయని, దీని ద్వారా రాబోయే కాలంలో వివిధ రకాల ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. చాట్ జిపిటి, పెర్ప్లెక్సిసిటీ, నోట్ బుక్ ఎల్ ఎం, గూగుల్, జమినయి, మిడ్ జర్నీ, సోరా, విఇఓ3, తదితర టూల్స్ ని పరిచయం చేసి జర్నలిస్టులు ఎలా ఉపయోగించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఉదాహారణల ద్వారా అవగాహన కలిగించారు. %ూ×% డాటా ట్రైయినింగ్ లో వినియోగంలో లోపం వల్ల, ప్రామ్టింగ్ ఇంజనీరింగ్ సరిగా చేయకపోవడం వల్ల, ఈ వివక్ష లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చేందుతుంది అన్నారు. నైతిక నియమాలు తదితర అంశాలకు లోబడి జర్నలిస్టులు బాధ్యతా యుతంగా కృత్రిమ మేధ పరిజ్ఞానంను ఉపయోగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆనందమే నిజమైన గెలుపు – పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం , సెప్టెంబర్ 3 : ( సమయం న్యూస్ )** గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ% “ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం” అని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదల కలలకు దెబ్బతీసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ శాఖను బలోపేతం చేసి లక్షలాది పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నాం అని తెలిపారు.

ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం” అని స్పష్టం చేశారు.నల్గొండలో 90 ఏళ్ల వృద్ధురాలికి ఇల్లు ఇస్తానని కేసీఆర్ ఇచ్చిన మాట నిలబడలేదు. అదే ఊరికి మన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై 119 ఇళ్లు ఇచ్చాం. ఆ వృద్ధురాలికీ సొంతింటి గడప దాటే అదృష్టం కలిగింది. తన సొంత ఊరైన చింతమడకకే ఇల్లు ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ఉన్నాడూనీ మన ప్రభుత్వం అక్కడ కూడా పేదలకు ఇళ్లు కట్టించింది” అని వ్యాఖ్యానించారు.

# ఎరువుల గోడౌన్, పల్లె దవాఖాన ను తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, సెప్టెంబర్ 03 (సెప్టెంబర్ 03):** జక్రాన్ పల్లి, డిచ్పల్లి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. డిచ్పల్లి మండలం నడిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. కాగా, పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# రాకెట్‌లా దూసుకు పోతున్న బంగారం ధర.

- వారం రోజుల్లో రూ. 5,900 పెరుగుదల..
- ఢిల్లీ మార్కెట్‌లో పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 1,06,070 లకు చేరిన వైనం..




**న్యూ డిల్లీ సెప్టెంబర్ 03( సమయం న్యూస్):** జనవరి నుంచి ఇప్పటి వరకు 34.35 శాతం పెరుగుదల..ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వివరాల ప్రకారం.. సోమవారం 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 1,05,670 ముగియగా, మంగళవారం రూ. 400లు పెరిగి గరిష్ఠాన్ని తాకింది. గత వారం రోజుల్లో బంగారం రూ. 5,900 మేర పెరిగింది. ఈ ఏడాది జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ. 78,950 కాగా, ఇప్పటి వరకు 34.35 శాతం పెరుగుదల నమోదు చేసింది.బంగారం మాత్రమే కాదు, వెండి కూడా పరుగులు పెడుతోంది. నిన్న కిలో వెండి ధర రూ. 1,26,100కి చేరింది. ఇది వెండికి సంబంధించి అరుదైన స్థాయిగా మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఎందుకింత పెరుగుదల..?అమెరికా టారిఫ్‌లు, రూపాయి విలువ తగ్గుదల, గ్లోబల్ మార్కెట్‌లో బంగారానికి పెరుగుతున్న డిమాండ్, అస్థిర ఆర్థిక పరిస్థితుల మధ్య 'సురక్షిత పెట్టుబడి'గా బంగారం వైపు మదుపర్ల మొగ్గు చూపడమేనని తెలుస్తోంది..

# జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీకి ఏర్పాట్లు.

- జీపీఓ అభ్యర్థుల కోసం ఉచిత బస్సులు
- ప్రత్యేక అధికారులు నియామకం - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి సెప్టెంబర్03( సమయం న్యూస్).:** రాష్ట్ర వ్యాప్తంగా జీపీఓ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ హైటెక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నారు. హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– అభ్యర్థులు హైదరాబాద్‌కు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జిల్లాల వారీగా ఎంపికైన అభ్యర్థులకు ముందుగానే సమాచారం అందించి, సమయానికి హైటెక్స్‌కు చేర్చాలని ఆదేశించారు. నియామక కార్యక్రమానికి సంబంధించి సంబంధిత జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులకు కూడా సమాచారం ఇవ్వాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురీ, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ పాల్గొన్నారు. ఈ కాన్ఫిరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ం– సంగారెడ్డి జిల్లా నుంచి మొత్తం 239 అభ్యర్థులు ఎంపికైనట్లు వివరించారు . ఇందులో స్థానిక కోటా కింద 209, స్థానికేతర కోటా కింద 10 పోస్టులు కేటాయించగా, అదనంగా 20 పోస్టులను మెదక్ జిల్లాకు అలాట్మెంట్ చేసినట్లు వివరించారు. అభ్యర్థుల రవాణా సౌకర్యం కోసం ఉచిత బస్సులు, లైజన్ అధికారులను, పోలీస్ సిబ్బందిని నియమిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు మధ్యాహ్నం 2 గంటలలోపు హైటెక్స్‌కు చేరుకోవాలని సూచించారు.

# జిన్నారంలో ఎస్జిఎఫ్ క్రీడలను సందర్శించిన స్థానిక ఎస్సై



**పటాన్ చెరు, జిన్నారం, సెప్టెంబర్ 3 (సమయం) :**సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఎస్జిఎఫ్ క్రీడలు రెండవ రోజు ఉత్సాహంగా కొనసాగాయి. బాలుర అండర్ 14, అండర్ 17 విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. బాలుర అండర్ 14 పోటీలలో కబడ్డీ ప్రథమ స్థానం గురుకులం, ద్వితీయ స్థానం ఆక్స్ఫర్డ్ బొల్లారం స్కూల్ , ఖోఖో ప్రథమ స్థానం టిటిడబ్ల్యూఆర్ఎస్ జిన్నారం, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ పోతారం. వాలీబాల్ లో ప్రథమ స్థానం గురుకులం, ద్వితీయ స్థానం చెట్ల పోతారం స్కూల్ విద్యార్థుల విజయం సాధించగా, అండర్ 17 లో కోకో ప్రథమ స్థానం గురుకులం, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ జిన్నారం, కబడ్డీ ప్రథమ స్థానం టీజీఎమ్ఎస్ బొల్లారం, ద్వితీయ స్థానం చెట్ల పోతారం. వాలీబాల్ లో ప్రథమ స్థానం గురుకులం, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ మాదారం పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. క్రీడా ప్రాంగణాన్ని స్థానిక ఎస్సై హనుమంతు సందర్శించారు. విద్యార్థులతో కాసేపు క్రీడలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించడం జరిగింది. మరకద్రవ్యాల వాడకం ప్రస్తుత సమాజంలో ప్రమాదకరంగా మారిందని, వాటిని నిరోధించడానికి విద్యార్థులు ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు వెళ్లకుండా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కుమారస్వామి, స్థానిక గురుకుల ప్రిన్సిపల్ వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, పీడీలు పవన్ రాజ్, రమేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, సంతోష్, శ్రీనివాస్, ప్రైవేట్ పాఠశాలల పిఈటీలు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాదిని ఊపేసిన బ్యాడ్మింటన్ జట్టు ఛాంపియన్‌షిప్స్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:**హార్ట్‌ఫుల్‌నెస్ గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా జరుగుతున్న యోనెక్స్ సన్‌రైజ్ 79వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ టీమ్ ఛాంపియన్‌షిప్స్ - 2025లో తెలుగు రాష్ట్రాలు మెరిశాయి. తెలంగాణ జట్లు అద్భుత ప్రదర్శన కనబరిచి జూనియర్ బాలురు, బాలికల విభాగాల్లో విజేతలుగా నిలిచాయి. సీనియర్స్ విభాగంలో మహిళలు, పురుషులు తలా మూడో స్థానంతో పతకాలు సాధించారు.

ఆంధ్రప్రదేశ్ జట్టు సీనియర్స్ మహిళల విభాగంలో రన్నరప్‌గా నిలిచి ఆకట్టుకుంది. పురుషుల విభాగంలో మూడో స్థానం సాధించింది.కర్ణాటక జట్లు తమ శక్తి చాటుతూ సీనియర్స్ మహిళల్లో విజేతలుగా నిలిచి, పురుషుల విభాగంలో రన్నరప్‌గా నిలిచాయి. జూనియర్ బాలురు రన్నరప్, బాలికలు మూడో స్థానం సాధించారు.తమిళనాడు ఆటగాళ్లు సీనియర్స్ పురుషుల విభాగంలో విజేతలుగా నిలిచారు. జూనియర్స్ బాలికలు రన్నరప్, బాలురు మూడో స్థానం సాధించారు. సీనియర్స్ మహిళల విభాగంలో మూడో స్థానం దక్కించుకున్నారు. కేరళ ఆటగాళ్లు జూనియర్స్ బాలురు, బాలికల విభాగాల్లో మూడో స్థానాలు సంపాదించారు.టీమ్ ఈవెంట్లతో ముగిసిన ఈ పోటీలు, సెప్టెంబర్ 3 నుంచి 5 వరకు జరిగే ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్స్తో మరింత రసవత్తరంగా కొనసాగనున్నాయి.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన పోచారం





**బాన్సువాడ, ఆగస్టు 28 (సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రంలో పలువురు ఆత్మీయుల కుటుంబ సభ్యులను బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు.బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మండల నాయకుడు దుంపల రాజు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం, ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించారు.బీర్కూర్ మండలానికి చెందిన కుటుంబ రావు తల్లి అనారోగ్యంతో ఇటీవల మరణించగా, ఈ రోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సందీప్ సోదరుడు, బాన్సువాడ పట్టణ మున్సిపల్ ఉద్యోగి ప్రదీప్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు నెలలుగా చికిత్స పొందుతూ వారం క్రితం మరణించాడు. ఈ రోజు వారి ఇంటికి వెళ్లి సందీప్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

- గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో
- అభివృద్ధి చేయడమే ధ్యేయం..
- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 3 సమయం న్యూస్ .:** డివిజన్ పరిధిలో రూ 1 కోటి 56 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణమ పనులకు, స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి,పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు,శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 1 కోటి 56 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణ పనులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి,పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ శంఖుస్థాపన చేశారు. గోపనపల్లిలో గల మంజీర డైమండ్స్ హైట్స్ లో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు,టిఎన్జీవోస్ కాలనీలో రూ.24. లక్షలతో సీసీ రోడ్లు,నానక్ రామ్ గుడాలో రూ.42 లక్షలతో సీసీ రోడ్లు,జీపీఆర్ఏ క్వార్టర్స్ సమీపంలోని గామన్ హాస్పిటల్ ఎదురు నుండి శీలా నిలయం వరకు రూ.50 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తూ కాలనీలలో ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలికమైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.గచ్చిబౌలి డివిజన్ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నాని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా గత నాలుగు సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులతో గచ్చిబౌలి డివిజన్‌ను మోడ్రన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దామని,రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో ఆదర్శవంతమైన డివిజన్‌గా మారేందుకు కృషి చేస్తానని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తెలిపారు .అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానులు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవితకు బిగ్ షాక్.. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన గంటల వ్యవధిలోనే

- ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు.

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 3 సమయం న్యూస్ .:** రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించిన గంట వ్యవధిలోనే బిగ్ షాక్ తగిలింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జాగృతి నాయకులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాం హౌజ్ కు చేరుకున్నారు. జాగృతి నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఎర్రవెల్లి ఫాం హౌజ్ కు వచ్చినట్లు సమాచారం. రెండు రోజులుగా రాష్ట్ర రాజకీయాల్లో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ రావులపై తీవ్ర ఆరోపణలు చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు గులాబీ అధినేత కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు.అందుకు



ప్రతిగా ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీ కీలక నేతలైన తన్నీరు హరీష్ రావు, జోగినిపల్లి సంతోష్ రావు మరో మారు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జాగృతి నాయకులు సుమారు 2వందల మంది జాగృతి నాయకుడు మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆధ్వర్యంలో ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాం హౌజ్ కు చేరుకున్నారు. వీరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గులాబీ పార్టీలో నెలకున్న పరిణామాలను ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. బీఆర్ఎస్ వర్సెస్ కల్వకుంట్ల కవిత మధ్య నెలకున్న రాజకీయ యుద్ధం ఏ మలుపు తీసుకుంటుందో చూడాలి మరీ.

**గులాబీ తీర్థం పుచ్చుకున్న ఐఎన్టీయూసీ నాయకులు..**

కాంగ్రెస్ అనుబంధ ఐఎన్ టీయూసీ సింగరేణి కార్మిక సంఘం నాయకులు సుమారు 3వందల మంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పినపాక నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు ఉకంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎర్రవెల్లిలోకి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరకున్న ఐఎన్ టీయూసీ సింగరేణి కార్మిక సంఘం నాయకులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండవా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# బాలికా భద్రతా కార్యక్రమాలు భేష్

- ఉగాండా ప్రతినిధుల కితాబు
- బాలిక భద్రత కార్యక్రమాలపై ఉగాండా ప్రతినిధుల అధ్యయనం



**కరీం నగర్ సెప్టెంబర్03 ( సమయం న్యూస్).:** బాలికల భద్రత, విద్య, అభివృద్ధి, జీవన నైపుణ్యం కోసం జిల్లాలో చేపడుతున్న వాయిస్ ఫర్ గర్ల్స్, స్నేహిత వంటి కార్యక్రమాలను అధ్యయనం చేసేందుకు యుగాండా దేశపు " గర్ల్ ఆఫ్ ఉగాండా" సంస్థ ప్రతినిధుల బృందం బుధవారం జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించింది. బాల బాలికలతో మమేకమై జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కితాబు ఇచ్చింది. హనుమాన్ నగర్ లోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, బొమ్మకల్ లోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలల్లో బాలికల పరిరక్షణకు స్నేహిత క్లబ్, వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమం ద్వారా చేపట్టిన అవగాహన కార్యక్రమాలను విశ్లేషించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో ఈ బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపట్టిన వాయిస్ ఫర్ గర్ల్స్, స్నేహిత కార్యక్రమాల గురించి వివరించారు. మహిళ, శిశు సంక్షేమం, పోలీస్, ఎక్సైజ్ వంటి వివిధ శాఖల అధికారులతో ప్రతి పాఠశాలలో స్నేహిత కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ అధికారులు సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, కెరియర్ గైడెన్స్, బాలల రక్షణ చట్టాలు వంటి వాటిని గురించి విద్యార్థులకు వివరిస్తారని తెలిపారు. ముఖ్యంగా బాలికలకు మాత్రమే కాకుండా బాలురకు కూడా ఈ కార్యక్రమాల గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. తద్వారా లైంగిక వేధింపులు నిరోధించవచ్చని, డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడవచ్చని తెలిపారు. స్నేహితా కార్యక్రమం ద్వారా ఇప్పటికే మొదటి దఫాలో జిల్లాలోని 30 వేల మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. చిన్నపిల్లలు లైంగిక వేధింపులకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నందున రెండవ దఫాలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఈ అవగాహన ఉంటుందని అన్నారు. వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కూడా ఈ అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేశామని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాలు మాత్రమే కాకుండా సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. క్రీడా పాఠశాల, బధిరుల ఆశ్రమం వంటిపాటి పై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. బాలికలకు అకౌంటింగ్, స్వయం ఉపాధి వంటి వాటిపై అవగాహన వచ్చేందుకు వారిని స్వయం సహాయక సంఘాల్లో చేరుస్తున్నామని తెలిపారు. యుగాండా ప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాలలోని బాలబాలికలు జీవన నైపుణ్యాలు, విద్య, స్వీయ రక్షణ, రక్షణ చట్టాలు తదితర విషయాల గురించి చక్కగా అవగాహన కలిగి ఉన్నారని, ఈ విధానాన్ని తమ దేశంలో అనుసరించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డి ఆర్ వో వెంకటేశ్వర్లు, గర్ల్ ఆఫ్ ఉగాండా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోనికా నైరాగుహబ్వా, సహ వ్యవస్థాపకురాలు బాబ్, ప్రోగ్రామ్ అసోసియేట్ జోన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ థెపిస్థ, వాయిస్ ఆఫ్ గర్ల్ సంస్థ నిర్వాహకులు వనిత ప్రభు, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి సి డి ఓ కృపారాణి పాల్గొన్నారు.



**కొడంగల్,03(సమయం న్యూస్) :** అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు.అన్నీ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలో నూతన షాదీఖానా నిర్మాణానికి రూ.2.50 కోట్ల వ్యయంతో అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే కొడంగల్ ప్రాంతంలో మెడికల్, ఇంజ నీరింగ్, నర్సింగ్, వెటర్నరీ కళాశాలల ఏర్పాటుతో విద్యకు పెద్ద పీట వేయడం జరిగిందని తెలిపారు. గతంలో మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ హాయంలో నిర్మాణం చేపట్టిన షాదీఖానా శిధిలావస్తకు చేరడంతో నూతన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందన్నారు. కొడంగల్ పట్టణ అభివృద్ధిలో భాగంగా బస్టాండ్ ముందు డబ్బాలు తొలగించడంతో వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అర్టీసీ అధికారులతో మాట్లాడి దుకాణా సముదాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాజేష్ రెడ్డి, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బల్ రామ్ నాయక్, తహేసిల్దార్ దీపక్ శ్యామ్సన్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముక్, ఎండీ. యూసుఫ్, నందారం ప్రశాంత్, నయీమ్ ఆసిఫ్ ఖాన్, సిపిఐ ఇందనూర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.



# అమాంతం బరువు తగ్గిన రోహిత్‌శర్మ

భారత క్రికెట్ జట్టుకు అద్భుతమైన కెప్టెన్‌లలో రోహిత్ శర్మ ఒకరు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్‌మ్యాన్ 2027 ప్రపంచకప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అనంతరం క్రికెట్ నుంచి వైదొలగాలననే ప్రణాళికలో రోహిత్ ఉన్నాడు. అతడి క్రికెట్ పక్కనపెడితే రోహిత్ శర్మ బరువు తగ్గాడనే వార్త వైరల్‌గా మారింది. ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని.. స్లిమ్ అయ్యాడని చర్చ జరుగుతోంది. కొంతకాలంగా రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ ఫిట్‌గా లేడని.. ప్రదర్శన పేలవంగా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తర్వాత విరాట్, రోహిత్‌లను వన్డే జట్టు నుంచి తప్పించేందుకు బీసీసీఐ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027 ప్రపంచకప్ టోర్నీకి శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జట్టు వెళ్తుందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఫిట్‌నెస్ లేని రోహిత్ శర్మతో ఐసీసీ వన్డే ట్రోఫీ కష్టమనే అభిప్రాయం నేపథ్యంలో హిట్‌మ్యాన్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. 2024 శ్రీలంక వన్డే సిరీస్ పూర్తి చేయడానికి ముందు రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. రోహిత్ శర్మ తన శరీరాన్ని తిరిగి ఫిట్‌గా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల మాజీ కోచ్ అభిషేక్ శర్మతో కలిసి బెంగళూరులోని ఎన్‌సీఏలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో రోహిత్ శర్మ పాల్గొని ఉత్తీర్ణుడయ్యాడు. ఇప్పుడు అతను పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడనే వార్త అతడి అభిమానులను సంతోషపరుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ శర్మ దాదాపు 20 కిలోల బరువు తగ్గాడని తెలుస్తోంది. 95 కిలోల నుంచి 75 కిలోలకు చేరాడని సమాచారం. ఇటీవల రోహిత్ శర్మ బయట కనిపించిన వీడియో వైరల్ గా మారింది.

# సీఎస్‌కే ఛైర్మెన్‌గా ఎన్ శ్రీనివాసన్

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్‌కు గుడ్ న్యూస్. మాజీ బీసీసీఐ, ఐసీసీ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మెన్‌గా నియమితులయ్యారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పేలవ ప్రదర్శన కనబర్చిన సీఎస్‌కే.. శ్రీనివాసన్ నియామకం బూస్ట్ ఇవ్వనుంది. క్రికెట్ పరిపాలన అధ్యక్షుడిగా శ్రీనివాసన్‌కు అపారమైన అనుభవం ఉంది. అతని అనుభవం జట్టు తిరిగి పుంజుకునేలా చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో సీఎస్‌కే వ్యవస్థాపక కంపెనీ అయిన ఇండియా సిమెంట్స్ తమ వ్యాపారాన్ని అల్ట్రాటెక్‌కు విక్రయించింది. దాంతో శ్రీనివాసన్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు జట్టు డైరెక్టర్ల బోర్డు నుంచి తాత్కలికంగా వైదొలిగారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీనివాసన్‌తో పాటు ఆయన కుమార్తె రూపా గురునాథ్ తిరిగి డైరెక్టర్లుగా నియామకమయ్యారు. తాజాగా 80 ఏళ్ల శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మన్‌గా నియమితుడయ్యాడని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సీఎస్‌కే జట్టు ఏర్పాటులో శ్రీనివాసన్ కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా సీఎస్‌కే నిలవడం వెనుక శ్రీనివాసన్ ఉన్నారు. ఇండియా సిమెంట్స్ ఛైర్మెన్‌గా ఉన్నప్పుడు.. జట్టును ప్రత్యక్షంగా నిర్వహించకపోయినా.. పరోక్షంగా మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 2011లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల్లో ఒకరిగా నిలిచాడు. కానీ 2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం కారణంగా ఆయన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఫలితంగా సీఎస్‌కే రెండేళ్ల పాటు నిషేధం ఎదుర్కొంది. శ్రీనివాసన్ ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టారని సీఎస్‌కే విశ్వనాథన్ మీడియాకు తెలిపారు. 'శ్రీనివాసన్ తిరిగి జట్టులోకి రావడం సీఎస్‌కేకు గొప్ప వరం లాంటిది. ఆయన అత్యుత్తమమైన నిర్వాహకుడు. శ్రీనివాసన్ పునరాగమనం పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. ఆయన జట్టుతో ప్రయాణించకున్నా.. సలహాదారు పాత్రలో సేవలు అందిస్తారు. మేము ఆయనతో నిరంతరం సంప్రదింపులు జరుపుతాం. ప్రస్తుతం మేం ఇద్దరం చెన్నైలోనే ఉన్నాం. కాబట్టి రోజువారి వ్యవహారాల్లో ఆయన మాతో సంప్రదింపులు జరుపుతూనే ఉంటారు.' అని విశ్వనాథన్ చెప్పుకొచ్చారు. సీఎస్‌కేసీఎల్ బోర్డు ఛైర్మన్‌గా ఐపీఎల్ 2026తో పాటు సౌతాఫ్రికా 20 లీగ్ వరకు ఫ్రాంచైజీకి చెందిన జట్లను పర్యవేక్షించనున్నారు. ఆయన టీమ్ డైరెక్టర్ గురునాథ్, సీఈఓ విశ్వనాథన్‌తో కలిసి పని చేస్తారు. ఈ బోర్డులో అనుభవజ్ఞులైన సభ్యులు సంజయ్ పటేల్, ఆర్ శ్రీనివాసన్, రాకేష్ సింగ్, పీఎల్ సుబ్రమణియన్, మణికం, జయశ్రీ ఉన్నారు. శ్రీనివాసన్ రీఎంట్రీతో ధోనీ కొనసాగుతాడనే విషయం స్పష్టమవుతోంది.



# సంబరాల్లో విషాదంపై విరాట్ కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

క్రికెట్ ఆటకు భారతదేశంలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరెక్కడా లేదని చెప్పవచ్చు! ముఖ్యంగా యువతరం ఎంతో ఇష్టపడే క్రికెట్, జీవితంలో ఒక ఏమోషన్?గా మారిపోయింది. %శ్రూా%తో అభిమానం మరింత పెరిగింది. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఒక ఫ్రాంచైజీ ట్రోఫీ గెలిస్తే అది మరింత ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి సందర్భం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024లో వచ్చింది. కానీ ఆ విజయ సంబరాలు విషాదంలో ముగిసాయి. కోట్ల మంది ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోతుంటే, చరిత్రలో నిలిచిపోయేలా ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఇక ఆ ఘటనపై విరాట్ కోహ్లీ తాజాగా ఒక వివరణ ఇవ్వడం వైరల్ అవుతోంది. 2024 జూన్ 4న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవం జరిగింది. దాదాపు 2.5 లక్షల మంది అభిమానులు ఒకేచోట గుమికూడారు. ఆనందం, కేరింతలు, పాటలు అన్నీ నడుస్తున్న వేళ ఒక్కసారిగా నియంత్రణ తప్పింది. జనసంద్రంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఆ క్షణాల్లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక టీమ్ సెలబ్రేషన్స్?తో పండుగ కావాల్సిన సందర్భం విషాద వాతావరణం సృష్టించింది. ఆ రోజు జరిగిన దుర్ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికల ప్రకారం, సరైన అనుమతులు లేకుండా భారీగా ప్రజలను ఆహ్వానించడం, తగిన సెక్యూరిటీ లేకపోవడం ప్రధాన కారణాలుగా తేలింది. సోషల్ మీడియా ద్వారా ఆర్సీబీ విస్తృతంగా ఫ్యాన్స్‌కి ఆహ్వానం పంపినందు వల్లనే జనాలు అధికంగా వచ్చారని అధికారులు చెప్పారు. పోలీసులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల గుమికూడిన జనాన్ని కంట్రోల్ చేయలేకపోయారని అంగీకరించారు. ఫలితంగా ఫ్రాంచైజీనే బాధ్యత వహించాలని విమర్శలు వచ్చాయి. ఆర్సీబీలో ప్రధాన ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీ, ఆ ఉత్సవాల్లో ముఖ్య పాత్ర పోషించాడు. కానీ ఈ ఘటన తర్వాత ఆయన మనసు బరువెక్కింది. "మన ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారింది. ఆ రోజు జీవితంలో మరచిపోలేని బాధ" అని అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. వారి నష్టం ఇప్పుడు మన జట్టు కథలో భాగం. ఇక నుంచి జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందుకు వెళ్తాం" అని కోహ్లీ అన్న మాటలు అభిమానుల హృదయాలను కదిలించాయి. ఈ విషాదం తర్వాత ఆర్సీబీ ఫ్రాంచైజీ వెంటనే చర్యలు తీసుకుంది. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది. "ఆర్సీబీ కేర్స్" పేరుతో ఒక ఫౌండేషన్‌ను కూడా ప్రారంభించింది. దీని ద్వారా భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చింది. స్టేడియం అధికారులు, లీగ్ నిర్వాహకులు, పోలీసులు కలిసి భద్రతా మార్గదర్శకాలు కఠినంగా పాటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేసింది. ఆ రోజు జరిగిన విషాదం ఇంకా అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఒకవైపు తమ జట్టు విజయంపై గర్వం, మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం పై బాధ. ఇక విరాట్ కోహ్లీ స్పందన, ఆర్సీబీ చర్యలు అభిమానులకు కొంత ఊరటనిచ్చాయి. కానీ ఆ రోజు సంబరాల్లో కలిసిన కన్నీటి జ్ఞాపకం మాత్రం ఎప్పటికీ మరవలేనిది. ఇకనైనా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.




# బిగ్‌బాష్ లీగ్‌లోకి అశ్విన్ ఎంట్రీ

భారత క్రికెట్‌లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్?కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్?లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది? ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలర్ ఐపీఎల్? తర్వాత, భారీ క్రేజ్?తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్?లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది. అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్?తోపాటు, ఐపీఎల్?లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్?తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్?లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్?లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయసులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం. క్రికెట్ వరల్డ్?లో ఐపీఎల్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్‌బాష్ లీగ్'. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్?ను ప్రతీ ఏడాది డిసెంబర్- జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్‌కు దూరం కావల్సిందే. బీసీసీఐ కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్? ఫ్రాంచైజీల నుంచి అశ్విన్‌కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్‌తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా బిగ్‌బాష్ లీగ్ కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్?కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్ స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్?ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్‌ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది. ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్‌గా, క్రికెట్ అనాలిస్ట్‌గా కూడా అశ్విన్ తన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్‌ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉన్నాడు. బీబీఎల్ లాంటి లీగ్‌లో ఆడటం ద్వారా కోచింగ్?లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్?లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్?లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్‌లో ఏ జట్టు తరఫున ఆడతాడు మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్?ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్?కు దక్షిణాసియా మార్కెట్?లో మంచి రెస్పాన్స్ ఉంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్?లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్‌కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు. అశ్విన్ అడుగులు ఇతర ఇండియన్ స్టార్లకు దారి చూపవచ్చు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.




# నేరుగా సెమీఫైనల్‌కు అరియానా సబలెంకా


యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుంచి మార్కెటా వొండ్రోసోవా మోకాలి గాయం కారణంగా తప్పుకోవడంతో డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా నేరుగా సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది. ప్రపంచ నంబర్-1, డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా ఒక్క పాయింట్ కూడా సాధించకుండానే యూఎస్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో సబలెంకా ప్రత్యర్థి మార్కెటా వొండ్రోసోవా మోకాలి గాయం కారణంగా మ్యాచ్ నుంచి వైదొలిగింది. సబలెంకా తన యూఎస్ ఓపెన్ టైటిల్‌ను నిలుపుకోవడానికి కొన్ని అడుగుల దూరంలో ఉంది. సెమీఫైనల్లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది. గత ఏడాది ఫైనల్‌లో సబలెంకా.. పెగులాను స్ట్రెయిట్ సెట్లలో ఓడించింది. గాయం కారణంగా మ్యాచ్ నుంచి తప్పుకోవడంపై మార్కెటా వొండ్రోసోవా చాలా బాధపడింది. "మోకాలి గాయం కారణంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుండి తప్పుకుంటున్నానని ప్రకటించడానికి బాధపడుతున్నాను. నేను కోర్టులోకి వెళ్లడానికి చాలా ప్రయత్నించాను, కానీ వార్మప్‌లో నా మోకాలిలో మళ్లీ నొప్పి వచ్చింది." అని ఆమె తన బాధను వ్యక్తం చేసింది. "వైద్యుడిని సంప్రదించిన తర్వాత గాయాన్ని మరింత పెంచుకునే రిస్క్ తీసుకోకూడదని నేను నిర్ణయించుకున్నాను. ఈ టోర్నమెంట్‌లో నాకు లభించిన మద్దతుకు నేను కృతజ్ఞురాలిని. ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నేను క్షమాపణలు చెబుతున్నాను. నేను న్యూయార్క్‌లో చాలా మంచి సమయం గడిపాను. వచ్చే ఏడాది తిరిగి రావడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను." అని మార్కెటా వొండ్రోసోవా తెలిపింది. అరియానా సబలెంకా తన ప్రత్యర్థి గురించి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. "నాకు మార్కెటా పట్ల చాలా బాధగా ఉంది. ఆమె చాలా బాధలను అనుభవించింది. ఆమె అద్భుతమైన టెన్నిస్ ఆడుతోంది. దీనివల్ల ఆమె ఎంత బాధపడి ఉంటుందో నాకు తెలుసు. మార్కెటా, జాగ్రత్తగా ఉండు. నువ్వు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని ఆమె రాసింది. జెస్సికా పెగులా క్వార్టర్ ఫైనల్లో బార్బోరా క్రెజిసికోవాను 6-3, 6-3 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్ 1 గంట 26 నిమిషాలు సాగింది. గత ఏడాది రన్నరప్‌గా నిలిచిన జెస్సికా పెగులా ప్రస్తుతం నాలుగో సీడ్‌లో ఉంది. 31 ఏళ్ల జెస్సికా పెగులా, ఓపెన్ ఎరాలో 30 ఏళ్ల తర్వాత తన మొదటి రెండు గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న రెండో క్రీడాకారిణిగా నిలిచింది. అంతకుముందు 2013లో ఫ్లావియా పెనెట్టా 31 ఏళ్ల వయస్సులో ఈ ఘనత సాధించింది.



# ప్రపంచానికి కెన్యా ప్రకృతి దృశ్యాలు

## రాజమౌళి సినిమాపై ఆ దేశ మంత్రి వ్యాఖ్య

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఎస్‌ఎస్‌ఎంబి29' (వర్కింగ్ -టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు. రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పనిచేయనుంది. ఎస్‌ఎస్‌ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు-, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నట్లు- ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఈ చిత్రంతో ఆవిష్కరించనున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.




## మెస్మరైజ్ చేస్తున్న బాలయ్య బ్యూటీ!

ప్రస్తుతం సినీ సెలబ్రిటీలు ఎక్కువగా సోషల్ మీడియాను ఫాలో అవుతున్నారు. అందులో భాగంగానే అకేషన్ ఏదైనా సరే అందుకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఇంకొంతమంది ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి గ్లామర్ ఫోటోలను షేర్ చేయడమే కాకుండా.. చిత్రవిచిత్రమైన దుస్తులు ధరిస్తూ అలరిస్తున్నారు. ఇంకొంతమంది అందాలు ఆరబోసేలా ఫోటోలు షేర్ చేస్తే.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపించి అబ్బురపరు-స్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి బాలయ్య బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ కూడా వచ్చి చేరింది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను ఈ ముద్దుగుమ్మ షేర్ చేసుకుంది. అందులో తన అవుట్ ఫిట్ తో అందరినీ ఆకట్టుకుంది అని చెప్పవచ్చు.

అసలు విషయంలోకి వెళ్తే.. ప్రముఖ నటి, మోడల్ అంజనా బోహ్రా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా సెట్ ను ప్రగ్యా జైశ్వాల్ ధరించింది. ముఖ్యంగా పెళ్లికి , పండుగలకు ప్రత్యేకంగా దుస్తులు డిజైన్ చేయడంలో ప్రసిద్ధి చెందిన అంజనా తాజాగా ప్రగ్యా జైశ్వాల్ కోసం.. పింక్ కలర్ పట్టు వస్త్రంపై క్లిష్టమైన ఎంబ్రాయిడరీ, మిర్రర్ వర్క్ తో డిజైన్ చేసిన లెహంగాను రూపొందించింది. ఇది ధరించిన ప్రగ్యా జైశ్వాల్ తన అందాన్ని దుస్తులతో మరింత రెట్టింపు చేసుకుందని చెప్పవచ్చు. పింక్ కలర్ లెహంగా ఈమె మేనిఛాయను మరింత మెరిసేలా చేస్తూ.. చూపరులను కూడా ఆకట్టుకుంది. ప్రస్తుతం ప్రగ్యా జైశ్వాల్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అభిమానులను మరింత అలరిస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.





## ఆమె అలా అనడం వల్లే దెయ్యంగా నటించా!

అనుపమ పరమేశ్వరన్. అ..ఆ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అమ్మడు తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కార్తికేయ2 తర్వాత మంచి మంచి సినిమాలను ఎంచుకుంటూ సక్సెస్ ను అందుకుంటున్న అనుపమ టిల్లూ స్క్వేర్ తో సూపర్ హిట్ ను ఖాతాలో వేసుకున్నారు. ఇంకా చెప్పాలంటే టిల్లూ స్క్వేర్ తర్వాత అనుపమ క్రేజ్ మరింత పెరిగింది. రీసెంట్ గా పరదా అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన అనుపమ ఆ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుంటే అవన్నీ నిరాశనే మిగిలాయి. పరదా తర్వాత అనుపమ ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే కిష్కింధపురి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ ఫీమేల్ లీడ్ గా వస్తోన్న సినిమా కిష్కింధపురి. కౌశిక్ పెగిళ్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ కిష్కింధపురి సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ లో భాగంగా ట్రైలర్ ను రిలీజ్ చేస్తూ ఓ ఈవెంట్ ను ఏర్పాటు చేయగా ఆ ఈవెంట్ కు చిత్ర యూనిట్ మొత్తం హాజరయ్యారు. రీసెంట్ గా రిలీజైన ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ సినిమాలో అనుపమ దెయ్యంగా కనిపించనుందని ట్రైలర్ చూశాక క్లారిటీ వచ్చింది. అయితే తాను దెయ్యం పాత్రలో నటించడానికి ఎందుకు ఒప్పుకుందో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో అనుపమ చెప్పారు. అనుపమను తన తల్లి రోజూ నిద్ర లేవగానే దెయ్యంలా ఉన్నావంటుందట, అందుకే ఘోస్ట్ కథ చెప్పగానే ఓకే చెప్పేశానని సరదాగా చెప్పారు అనుపమ. కౌశిక్ కథ చెప్తున్నప్పుడే కథపై తనకు చాలా ఇంట్రెస్ట్ కలిగిందని, హెల్త్ బాలేకపోయినా మన సినిమా కదా అని కిష్కింధపురిని ప్రమోట్ చేయడానికి ఓపిక చేసుకుని మరీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చినట్టు ఆమె తెలిపారు.

## అనుకున్న సన్నివేశాలు మిస్ అయ్యాం

### హరిహరవీరమల్లుపై దర్శకుడు క్రిష్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పాన్-ఇండియా సినిమాగా వచ్చిన హరి హర వీర మల్లు బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా కలెక్షన్లను రాబట్టలేక పోయింది. కేవలం కలెక్షన్స్ పరంగా మాత్రమే కాకుండా కంటెంట్ కూడా ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం రీచ్ కాలేదని టాక్. ఈ సినిమాకు మొదట దర్శకుడిగా ఉన్న క్రిష్ జాగర్లమూడి సినిమా మధ్యలో తప్పుకోవడంతో, తర్వాత సినిమా దర్శక బాధ్యతలు జ్యోతి కృష్ణకి చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా ఘాటి సినిమా ప్రమోషన్స్ సందర్భంగా దర్శకుడు క్రిష్ హరి హర వీర మల్లులోని కొన్ని కీలక విషయాలను బయటపెట్టాడు. ఆయన చెప్పినదాని ప్రకారం.. తాను తెరకెక్కించిన ఎక్కువ సన్నివేశాలు ఢిల్లీ దర్బార్ నేపథ్యంలోనే జరుగుతాయి. అందుకోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ఒక అద్భుతమైన సెట్ వేసి వాటిని తీశాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఒక ఛాండెలియర్‌పై జరిగే ఫైట్ సీక్వెన్స్ లో అద్భుతంగా యాక్ట్ చేశారు. కానీ, ఈ ఎపిసోడ్ కథ ఢిల్లీకి వెళ్లిన తర్వాత వస్తుంది. ఇందుకు సంబంధించి దాదాపు 40 నిమిషాల ఫుటేజ్ సెకండ్ పార్ట్ కోసం ఉంచామని తెలిపారు.అలాగే పవన్ కళ్యాణ్ స్వయంగా ఫైట్స్‌లో పాల్గొని అద్భుతంగా పని చేశారన్నారు. ఆయన ఔరంగజేబ్ దర్బార్‌కి వెళ్లి సూటిగా సవాల్ చేస్తారని, మొఘల్ చక్రవర్తి కోసం ప్రత్యేకంగా చేసిన సింహాసనంపై కూర్చొని, అక్కడి నుండి కోహినూర్ వజ్రం దొంగిలించే సన్నివేశం ఉ ఒదంటూ సినిమా విశేషాలను రివీల్ చేశారు. ఇలాంటి ఎన్నో మంచి సన్నివేశాల ఫుటేజ్ ఇంకా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉందని ఆయన అన్నారు. నేను పవన్ కళ్యాణ్ పై నా ప్రేమను ఈ సినిమాతో చూపించాను అని క్రిష్ వెల్లడించారు.



## మళ్లీ నటించాలనే ఉంది

### గోవా బ్యూటీ ఇలియానా

గోవా బ్యూటీ- ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# పంట నష్టం అంచనాలు ముమ్మరంగా జరగాలి

- కాజ్వేలు కల్వర్టులు, రోడ్లు తాత్కాలిక మరమ్మతులు దిశగా పటిష్ట చర్యలు
- శాశ్వత మరమ్మతులపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం
- భారీ వర్షాలు వరదల వలన పంట నష్టపోయిన రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ సెప్టెంబర్03( సమయం న్యూస్).:** పంట నష్టం అంచనాలు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా సాగుతున్నాయని, భారీ వర్షాలు వరదల వలన నష్టపోయిన రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని ల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుటేక్మాల్ మండలం బోడ్మాట్ పల్లి , గ్రామంలో గుండు వాగు వల్ల దెబ్బతిన్న పత్తి పంటను,మరియు పొలాలకు వెళ్లే రోడ్డును ,అల్లాదుర్గం మండల కేంద్రంలోని బద్దికుంట తెగిపోవడం వల్ల నష్టపోయిన వరి పంటలను,అల్లాదుర్గ మండలం గడి పెద్దాపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను సంబంధిత అగ్రికల్చర్, రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలోఅపార నష్టం వాటిల్లిందని అధికార యంత్రాంగం వరద నష్టం అంచనాల ముమ్మరంగా సాగుతున్నాయని పంట నష్టపోయిన ప్రతి రైతుకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి సాధ్యమైనంత త్వరగా తీసుకు వెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి వృథా.. ఇద్దరికి ఫైన్.!

**ఎవరైనా ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎండీ హెచ్చరిక**



**హైదరాబాద్ సెప్టెంబర్03( సమయం న్యూస్).:** జలమండలి సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన ఇద్దరికి అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన బంజారా హిల్స్ లో జరిగింది. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి బంజారా హిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా... రోడ్ నం. 12 లో నీరు లీకేజి అయినట్టు ఎండీ గమనించి.. స్థానిక మేనేజర్ ను లీకేజికి కారణాలు అరా తియ్యమని ఆదేశించారు.. దీంతో ఓ అండ్ డివిజన్ స్థానిక మేనేజర్ వెళ్లి పరిశీలించారు. అయితే దగ్గరికి వెళ్లి చూస్తే ఒక వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటితో కార్, బైక్ కడిగాడు. ఇదే విషయం ఎండీకి విన్నవించారు.. దీంతో ఎండీ ఆగ్రహం వ్యక్తం చేసి.. తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని చెప్పారు. అంతే కాకుండా అతనికి నోటీసు అందించి, జరిమానా వెయ్యాలని సంబంధిత మేనేజర్ ను ఆదేశించారు. ఎండీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.10000 జరిమానా విధించారు. అలాగే ఆ ప్రాంతంలోనే మరో వ్యక్తి తాగునీటి సంపు నిండి ఓవర్ ఫ్లో అయి దాదాపు ఒక కిలో మీటర్ వరకు తాగునీరు రహదారిపై ప్రవహించింది.. నిర్లక్ష్యంతో నీటిని వృథా చేసినందుకు ఈ వ్యక్తికీ రూ.5000 జరిమానా విధించారు. జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించద్దని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే.. తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# భూభారతి అర్జీలను వెంటనే పరిష్కరించాలి.

**జిల్లా కలెక్టర్**




**సూర్యాపేట సెప్టెంబర్ 03( సమయం న్యూస్).:** భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సు లో వచ్చిన అర్జిలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా రెవెన్యూ సేవలు ప్రజల చెంతకు వెళ్లేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధ వారం ఆయన ఆర్డీఓ లతో, తహసీల్దార్లతో వెబ్ ఎక్స్ ద్వారా భూ భారతి, ప్రజవాణి ఆర్జీలు, ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక సరఫరా, మీసేవ సర్టిపికెట్ల పెండింగ్ పై సమావేశం నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఆర్జీలపై రెవెన్యూ డివిజనల్ వారీగా సమీక్షిస్తూ చాలా రోజులుగా పరిష్కారం కానీ భూ సమస్యల కై భూ భారతి చట్టం రూపొందిచటం జరిగిందని, ఒకవేళ తిరస్కరణకు గురైన ఆర్జిలకు సరైన కారణాలతో వివరించాలని సూచించారు.ఆర్ఎస్ ఆర్ అదనపు నమోదులు ఉన్న సర్వే నెంబర్లను గ్రామాల వారీగా గుర్తించి, రికార్డులు పరిశీలించి,క్షేత్రస్థాయి పర్యటన చేసి భూమిలేని రైతులకు నోటీసులు జారీ చేసి తొలగించాలని అదేవిధంగా ఎవరికైతే ఆన్లైన్లో నమోదు కావాలో వారి పేర్లు నమోదు చేయాలని సూచించారు .

రాష్ట్ర స్థాయి ప్రజావాణి, జిల్లా ప్రజావాణి లలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఎక్కడో మారూముల ప్రాంతం నుండి జిల్లా కేంద్రానికి వచ్చి వారి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో ఆశతో వచ్చి అర్జీలను సమర్పిస్తున్నారని అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెవిన్యూ అధికారులు రైతులకు సహాయపడే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసిన లబ్ధిదారులు కి ఆ రోజే రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఒకవేళ తహసిల్దార్ అందుబాటులో లేకపోతే డిప్యూటీ తహసీల్దార్ కు ఇన్చార్జి ఇవ్వాలని, తహసిల్దార్ కార్యాలయంలో రోజువారి రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఒక రిజిస్టర్ నిర్వహించాలని, ఆయన గానీ,ఆర్డీవోలు గాని తనిఖీలు చేసినప్పుడు అట్టి రిజిస్టర్ ని పరిశీలించడం జరుగుతుందని అన్నారు.

పలు ప్రభుత్వ అభివృద్ధి పనులకు కావలసిన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని,అలాగే హైకోర్టు సివిల్ కోర్టు లోకాయుక్త హెచ్ఆర్సి లకు సంబంధించిన కోర్టు కేసు లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా చేసుకున్న ఆదాయ, కుల ధ్రువీకరణ, రెసిడెన్సి లాంటి సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడే ఆమోదం తెలపాలని సూచించారు. పేదవాని సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని వాటి నిర్మాణం కొరకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది కాబట్టి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపీడీవోలను సమన్వయం చేసుకుంటూ, పంచాయతీ సెక్రెటరీ ల ద్వారా గ్రామాల వారీగా సమాచారం తీసుకొని ప్రతి ఇంటికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

## గురుకుల పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ సెప్టెంబర్ 03( సమయం న్యూస్) :** బుధవారం జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు లోని మహాత్మా జ్యోతిబాపులే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాటశాల (బాలురు)ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, వంటగదిని ఆయన పరిశీలించారు. వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం పరిశుభ్రమమైన వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాటాలు భోదించాలని అన్నారు. షెడ్యుల్ వారిగా సిలబస్ పూర్తి చేయాలని, పూర్తి అయిన పాట్యమ్శాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాస్టల్ గదులను పరిశీలించి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఈ తనిఖీ లో గురుకుల పాటశాల ప్రిన్సిపాల్, ఉపాద్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టస్సార్ పట్టు వస్త్రాలు వ్యాపారాల నిర్వహణకు చర్యలు

**తీసుకుంటామని సాన్ ఫ్రాన్సిస్కో, బృనై దౌత్య కార్యాలయాల అధికారులు శ్రీకర్ కె రెడ్డి, రాము అబ్బగాని**



**భూపాల పల్లి సెప్టెంబర్03( సమయం న్యూస్).:** బుధవారం మహాదేవపూర్ మండలం, టస్సార్ కాలనీలో పట్టు వస్త్రాలు నేస్తున్న నేత కుటుంబాలలో ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనకుచర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్ను ఏర్పాటు చేపించినట్లు తెలిపారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కోకు ద్వారా విక్రయాలకు ఆవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు గుడ్లు నుండి దారం తీస్తున్న తీరును, వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి అభినందించారు. వ్యాపారం ఎలా ఉంటుందని గొర్రె బాబు ను అడిగి తెలుసుకున్నారు.పట్టు వస్త్రాలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్ని సమస్యలు అదిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# నాడు ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాటర్ ప్లాంట్ లు

- నేడు ప్రతి పేదింటి ఆడబిడ్డకు మాతృదేవోభవ కానుక
- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



**వెల్దుర్తి, సెప్టెంబర్ 03, (సమయం న్యూస్ ):** వెల్దుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో, నమోదయి ఉన్న గర్భిణీ స్త్రీలకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మాతృదేవోభవ కానుక కింద ప్రోటీన్ పౌడర్, ఐరన్ సిరప్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పూర్తిగా రాజకీయాలకు సంబంధం లేని కార్యక్రమమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ప్రోటీన్ వలన కలిగే లాభాల గురించి తెలిపారు. ప్రోటీన్ రక్త పరిమాణం పెరగడానికి, కణజాలాల పెరుగుదలకు మరియు ఆరోగ్యకరమైన గర్భధారణకు ప్రోటీన్ చాలా అవసరమని,శిశువు కణజాలాల పెరుగుదల, రోగనిరోధక వ్యవస్థ అభివృద్ధికి ప్రోటీన్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమం నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలం, ప్రతి గ్రామంలో, పంపిణీ చేయడం జరుగుతుందని, మిగతా గ్రామాలకు రేపటినుండి స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీనికి ఎలాంటి రాజకీయం సంబంధం లేదని నా సొంత డబ్బు ద్వారానే వీటిని పంపిణీ చేస్తున్నానని, దయచేసి ప్రతి ఒక్క ఆడబిడ్డ వీటిని క్రమం తప్పకుండా వాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి పార్టీ, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, తలారి మల్లేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొత్త ముక్తా బాయ్, మాజీ వైస్ ఎంపీపీ అంగడిపేట సుధాకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఆవుసుల మల్లేష్, నాలా చెరువు కృష్ణ గౌడ్, నాలా చెరువు శేఖ గౌడ్, జగ్గ శంకరయ్య,పాల్గొన్నారు

# హరీష్ రావు ముమ్మాటికే కుట్ర దారుడే

- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ కవిత మాటల్లో వాస్తవం ఉంది
- తెలంగాణ ఉద్యమకారుడు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ



**శివంపేట్ సెప్టెంబర్ 03 (సమయం న్యూస్):** కల్వకుంట కవిత బుధవారం రోజు చేసిన వాక్య లలో నిజం ఉందని తెలంగాణ ఉద్యమకారుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మోలిసాబ్ అన్నారు, తాను మాట్లాడుతూ కల్వకుంట కవిత మాట్లాడిన దాంట్లో కొన్ని వాస్తవాలు ఉన్నాయని అందులో 2009లో అప్పటి కూటమి అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు,అప్పటి కూటమి అభ్యర్థిగా నిలబడ్డ ఎమ్మెల్సీ పోటీలో ఉన్నటువంటి అప్పటి టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రఘునందన్ రావు, మైనంపల్లి ని ఓడ కొట్టడానికి హరీష్ రావు తో కలిసి కుట్రలు పొన్నడం జరిగింది, ఒక తెలంగాణ ఉద్యమకారుడుగా మేము కూడా టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగాము, అప్పుడు కుట్ర పన్నింది వాస్తవమే,ఎందుచేత అంటే కూటమి అధికారంలోకి వస్తే మంత్రి పదవులు రావు అని, తెలుగు దేశము, టిఆర్ఎస్ పార్టీలు,సిపిఐ అన్ని కూటమిగా పోటీ చేశాయి, ఒకవేళ వాళ్లుగెలిస్తే మంత్రి పదవి రాదని ఉద్దేశంతో ఆ ఇద్దరినీ ఓడ పెట్టడానికి, ఒక మాజీ ఎమ్మెల్యే ఇండిపెండెంట్గా పోటీ చేసి ఫండింగ్ ఇవ్వడం జరిగింది, వంద శాంతం ఆమె మాటల్లో వాస్తవం ఉంది అన్నారు.



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** వినాయక చవితి శోభను మరింత ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగిస్తూ, ఈ రోజు గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ గారు వారి నివాసంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో పవిత్ర హోమం కార్యక్రమం భక్తి భరితంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ నన్నపునేని-నరేందర్ గారి సతీమణి శ్రీమతి మెహర్ వాణి గారితో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు, హోమ హవనాలు నిర్వహించారుభక్తి పరవశంతో జరిగిన ఈ యజ్ఞంలో స, భక్తులు పాల్గొని "వినాయకా శరణం" నినాదాలతో గణనాథ మండపాన్ని మార్మోగించారు.

## ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ :: సీసీఎల్ఏ లోకేష్ కుమార్

**అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి**

**హైదరాబార్ సెప్టెంబర్ 03( సమయం న్యూస్).:** గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారుబుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఈ వీసీ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అమలులో భాగంగా...జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా కి సంబందించి 117 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని... ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు

# డబుల్ బెడ్ రూమ్ పేరుతో పేద ప్రజలకు మోసం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 3: సమయం న్యూస్) :** జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు.ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా , గత పాలకులు అప్పు కుప్పలు చేసినప్పటికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమం అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు అశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ముందు ఉందని అన్నారు. నేడు గృహ ప్రవేశం జరుపుకున్న లబ్ధిదారుల్లో ఆనందం కనపడింది అని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కోల్పోకుండా ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జి పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ,రైతు భరోసా వంటి అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బస్టాండ్ మంజూరు చేయాలని, భద్రాద్రి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# శివాలయం మట్టి గణపతిని దర్శించుకున్న ప్రతాప్ రెడ్డి





**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 3:** మట్టి గణపతి శ్రేష్ఠం అని ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు అన్నారు బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న గజ్వేల్ నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డికి ఘన సన్మానం చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ, శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం ఎంతో పవిత్రమైన ఆలయం అని, దాదాపు 29 సంవత్సరాల క్రితం నిర్మించిన అతి చిన్న దేవాలయం ఇప్పుడు,పెద్దగా మారి అత్యంత, సుందరంగా, దేవాలయాన్ని తీర్చిదిద్దుతూ, భక్తుల ఆదరణ పొందే విధంగా ఆలయాన్ని నిర్వహిస్తున్న, ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు, మట్టి గణపతి శ్రేష్టమని, మట్టి గణపతి ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు నిరంజన్ శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు జగ్గయ్యగారి శ్రీనివాస్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, లయన్ నేతి శ్రీనివాస్, మర్కంటి కనకయ్య, దోమకొండ సురేందర్,ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రేపు కామారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించనున్న సీఎం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ చేరుకొనున్న సీఎం లింగంపేటలో వరదలకు దెబ్బతిన్న లింగంపల్లికుర్దు ఆర్%బి బ్రిడ్జ్ ను పరిశీలించనున్న ముఖ్యమంత్రి బుడిగిడ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్న సీఎం

కామారెడ్డి మున్సిపాలిటీలో దెబ్బతిన్న రోడ్లను, జీఆర్ కాలనీని సందర్శించనున్న సీఎం అనంతరం కామారెడ్డి IDOC లో ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించి వరద నష్టంపై జిల్లా అధికారులతో సమీక్షించనున్న ముఖ్యమంత్రి

# గణేష్ నిమజ్జన శోభాయాత్రకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 03, 2025:** ఈ నెల 6 వ తేదీన వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో నిర్వహించే నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తెలిపారు.బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాచకొండ సీపీ సుధీర్ బాబు, అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్,

హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, లతో కలిసి బాలాపూర్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే రూట్ మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.శోభాయాత్ర మార్గంలో కీలకమైన బాలా పూర్ , చార్మినార్ సర్కిల్, మొజమ్ జాహి మార్కెట్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ ఊరేగింపు మార్గాలను పరిశీలించి విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలు, వాటి ఎత్తు ఆధారంగాపోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.విగ్రహాల ఊరేగింపు, పోలీసు బందోబస్తు, వృక్షాల తొలగింపు, నిరంతర విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర వైద్యసేవలు తదితర అంశాల పై అధికారులతో మార్గమధ్యంలో ఆగుతూ చర్చించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ మాట్లాడుతూ....నగరంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతవాతావరణంలో జరిగేలా 30 వేల మంది పోలీస్ సిబ్బంది భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఖైరతాబాద్, బాలాపూర్ విఘ్నేశ్వరుల శోభాయాత్ర సకాలంలో పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు.సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి అయ్యేలా చూస్తామని అన్నారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ....గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్ లతోపాటు జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామన్నారు.నగరంలోని అన్ని ప్రధాన లేక్ లలో 134 స్థిర క్రేన్ లు, 259 మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేశామన్నారు. 56,187 టెంపరరీ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. హైడ్రా, పర్యాటకశాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్ లో 9 బోట్లను, DRF టీం లను, 200 గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశామన్నారు. 303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపు సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీం లను డిప్లాయ్ చేశామన్నారు.వేడుకల్లో పారిశుద్ధ్యం కు పెద్దపీట వేసేలా 14,486 మంది శానిటేషన్ వర్కర్స్ ను మూడు షిఫ్టులలో రోజుకు 24 గంటలు పని చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. ఈ నెల 2 వ తేదీ వరకు వరకూ నగర వ్యాప్తంగా 1,21,905 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగిందని .... ఈ నెల 6 వ తేదీన సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఆ దిశగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ... హైదరాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు.బాలాపూర్ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న పోలీస్ కమిషనర్ జీహెచ్ఎంసీ కమిషనర్, అధికారులు బాలాపూర్ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించే ముందు కమిషనర్ సివి ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాచకొండ సీపీ సుధీర్ బాబు,హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్,

హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన లు బాలాపూర్ గణేష్ ను దర్శించుకున్నారు.

వీరికి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అధికారులకు నిర్వాహకులుస్వామి వారి కండువా వేసి, ప్రసాదం అందజేశారు.

**బాలాపూర్ గణేష్ రూట్ మ్యాప్**

కట్ట మైసమ్మ దేవాలయం కేశవగిరి చంద్రాయణగుట్ట ఎక్స్ రోడ్ మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్ ఇంజన్ బౌలి అలియాబాద్ నాగుల్చింత JN హిమ్మత్పురా చార్మినార్ మదీనా ఎక్స్ రోడ్ అఫ్జల్ గంజ్ MJ మార్కెట్ అబిడ్స్ GPO BJR విగ్రహం బషీర్బాగ్ X రోడ్ లిబర్టీ అంబేద్కర్ విగ్రహం హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్)

**ఖైరతాబాద్ గణేష్ రూట్ మ్యాప్**

బడా గణేష్ పాత పిఎస్ సైఫాబాద్ ఇక్బాల్ మినార్ తెలుగు తల్లి అంబేద్కర్ విగ్రహం హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్)

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి .

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ .**

బుధవారం రాత్రి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల కు సంబంధించిన వివరాలను హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన వెంట వెంటనే పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం పర్యవేక్షించి, ఇండ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. నిర్మాణానికి డబ్బులు లేని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళా స్వయం సంఘాల ద్వారా రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని వెంటనే పూర్తిచేయాలన్నారు.



శాఖల వారీగా కేటా యించిన మొక్కలు నాటే లక్ష్యం, నాటిన మొక్కలకు సం బంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసు కు న్నారు. మొ క్కలు నాటిన వెంటనే సంబంధిత సైట్ లో నమోదు చే యాలన్నారు. జిల్లాలో మొక్కలు నాటే ప్రక్రియ దా దాపు పూర్తి అ య్యిందని, మిగిలి పోయిన లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని అ న్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇటీవలి భారీ వర్షాలు కురిసినం దున గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ కూడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామాల్లో, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయాలన్నారు. నీరు అధికంగా నిల్వ ఉండే చోట దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. ఇటీవలి జిల్లాలో భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించినప్పుడు అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, వారికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నందుకు అధికారులందరిని కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, పంచాయతీ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో విజయలక్ష్మి, పిడి హౌసింగ్ రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గృహోపకరణ ఉత్పత్తుల గోదాంపై బీఐఎస్ దాడులు

**- బీఐఎస్ ధ్రువీకరణ లేని**

**రూ.8లక్షల విలువైన ఉత్పత్తుల జప్తు**

**హైదరాబాద్,సెప్టెంబర్03( సమయం న్యూస్).:** బీఐఎస్ ధ్రువీకరించిన ఐఎస్ఐ మార్కు లేని ఉత్పత్తులను నిల్వ చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు సికింద్రాబాద్ సీటీసీ కాంప్లెక్స్‌లోని గోదాంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బీఐఎస్ ధ్రువీకరణ పొందని గృహోపకరణాలు గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, ఎస్పీవో అభిసాయి ఇట్ల, ఎస్ఎస్ఏ శివాజీ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ సీటీసీ కాంప్లెక్స్‌లో ఉన్న ఓ గోదాంలో మంగళవారం బీఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దాదాపు రూ.8 లక్షల పైగా విలువైన 225 ఉత్పత్తులను బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించినట్లు తెలిపారు. ఐఎస్ఐ మార్క్ లేని, నకిలీ ఐఎస్ఐ ముద్ర ఉన్న ఉత్పత్తులను జప్తు చేసినట్లు వెల్లడించారు. వీటిలో మిక్సర్లు, ప్రెజర్ కుక్కర్లు, సీలింగ్ ఫ్యాన్లు, హీట్ ప్లేట్లు, ఇస్త్రీ పెట్టెలు తదితర వస్తువులను జప్తు చేసి కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.బీఐఎస్ చట్టం 2016లోని పలు సెక్షన్ 17 ప్రకారం భారత ప్రభుత్వం బీఐఎస్ ధ్రువీకరణ తప్పనిసరి చేసిన ఉత్పత్తులేవీ ఐఎస్ఐ మార్కు, ఎలక్ట్రానిక్ వస్తువులకు రిజిస్ట్రేషన్ మార్కు లేకుండా, బీఐఎస్ అనుమతి పొందకుండా తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా రెండేళ్ల జైలు శిక్ష, రూ.2లక్షల జరిమానా మొదటిసారి, ఐదేళ్ల జైలు శిక్ష, రూ.5లక్షల వరకూ జరిమానా రెండోసారి, తదుపరి దీనికి పదిరెట్ల వరకూ శిక్ష పడే అవకాశం ఉంది. ఇప్పటివరకు భారత ప్రభుత్వం 679 ఉత్పత్తులను తప్పనిసరి చేస్తూ పలు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్లు విడుదల చేసింది. వీటిని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్క వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాలని, బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యతా ప్రమాణాలను గుర్తించాలని, ఉల్లంఘనలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.